

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 17, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




2లో..

## కార్యదర్శుల నిరక్ష్యానికి...

# షోకాజ్ మెమో...

### వార్తా కథనానికి స్పందన...

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త:

"పంచాయతీ కార్యదర్శుల ఇష్టారాజ్యం" అని ఏప్రిల్ 12వ తేదీన ప్రభాతవార్త దినపత్రికలో వచ్చిన కథనానికి జిల్లా అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. మంత్రి ఇలాకాలో గ్రామపంచాయతీల అభివృద్ధిలో పాలు పంచుకోవాల్సిన కార్యదర్శులు సమయపాలన లేకుండా, గ్రామపంచాయతీలలో సమస్యలను గాలికి వదిలేసి ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్న తీరును ప్రభాత వార్త సాక్షాదారాలతో సహా బయట పెట్టిన సంగతి తెలిసిందే...

2 లో..

## కబ్జాకోరల్లో రంగప్ప చెరువు

# శిఖంభూములు!



- పట్టింపులేని అధికారులు
- జిల్లాకేంద్రంలో కరువైన ఆహ్లాదం
- రంగప్పచెరువుకు ప్రతిపాదనలు ఉన్నా ముందుకుసాగని వైనం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలోని రంగప్పచెరువు పట్టణానికి అనుకుని జనగామ-శామీర్‌పేట శివార్లలో ఉంది. జనగామ సర్వే నంబర్లు అయిన 442, 461, 462, శామీర్‌పేట గ్రామ శివారు సర్వే నంబర్లు 151, 219, 220లలో రంగప్పచెరువు 32ఎకరాల 18గుంటలు ఉంటుంది. కాగా, 219సర్వే నంబర్‌లో 10ఎకరాల 15గుంటలు, సర్వే 220లో 8ఎకరాల 16గుంటలు, జనగామ సర్వేనంబర్లలోని 462 సర్వే నంబర్‌లో 4ఎకరాల 37గుంటలు, 461లో 3ఎకరాల 34గుంటలు, అదేవిధంగా శామీర్‌పేటలోని సర్వే నంబర్ 151లో ఎకరం రెండుగుంటలు ఉంటుందని, 225సర్వేనంబర్‌లో 28గుంటలు ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 151, 462, 461, 220, 225,442కలిపి ఎఫ్‌టీఎల్‌గా అప్పటి ఆర్డీవో హద్దులు నిర్ణయించి మ్యాప్‌లను కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.






## అన్నదాతలపై ప్రకృతి కన్నెర్ర

# నేలకొరిగిన పంటలు



### గాడుపు దుమారంతో కూలిన ఇండ్లు

### మొక్కజొన్న, మిర్చి, వడ్లు వర్షార్పణం

2 లో..

నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ఈఏడు యాసంగి పంటలు బాగానే పండాయి. నలుగురికి నేను సంతోషంగా నేను అన్నం పెడుతాను అనే అన్నదాత ఆనందంతో వ్యవసాయాన్ని కొనసాగిస్తే ఆ అన్నదాతపై ప్రకృతి మరోమారు కన్నెర్ర చేసింది. వారం రోజుల క్రితం గాడుపు దుమారంతో మామిడితోటలు, తదితర పండ్ల తోటల్లోని కాయలు నేలరాలడంతో పాటు కొన్ని చోట్ల మొక్కజొన్న చేల్లు సైతం నేలకొరిగాయి. ఆబాద నుండి రైతన్న ఊపిరి పీల్చుకోక ముందే మంగళవారం రాత్రి మండల వ్యాప్తంగా భారీ గాడుపు దుమారంతో పాటు కురిసిన వర్షానికి పంటలన్ని నేలమట్టం అవ్వడంతో పాటు ఎండబోసిన పంటలు సైతం వర్షార్పణం అయ్యాయి. దీంతో అన్నదాతలు దిగాలుగా కన్నీటి పర్యాంతమయ్యారు. గత వారం రోజుల క్రితం జరిగిన పంట నష్టంపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ఓ పక్కన విచారణ చేపట్టి..



2లో..

## శిరస్త్రాణం... మీ కుటుంబానికి

# రక్షణాస్త్రం..

- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్..
- వార్త దినపత్రిక సహకారంతో 100 హెల్మెట్ల బహుకరణ...
- ఏఎస్పీ చేతుల మీదుగా వాహనదారులకు హెల్మెట్ల అందజేత...
- పోలీసుల సారధ్యంలో వాహన దారుల బైక్ ర్యాలీ...
- అంబేద్కర్ సెంటర్లో మానవహారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు..
- రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేసిన సీఐ బండారు.కుమార్, . ఎస్సై కొప్పుల.తిరుపతిరావు.

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త :

లా అండ్ ఆర్డర్ పరిరక్షణ తో పాటు ప్రజల సంక్షేమం కోసం నిత్యం పరితపించే వెంకటాపురం పోలీస్ రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కోసం విన్నూతనంగా అడుగులు వేస్తుంది. వెంకటాపురం(నూగూరు)సిఐ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతి ఆధ్వర్యంలో చైతన్య వంతమైన అవగాహన కార్యక్రమలు చేపడుతున్నారు.గతంలో రైతుల కష్టానికి చలించి కర్షకులకు అండగా నిలిచిన వెంకటాపురం సిఐ బండారి.కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఉద్యోగ బాధ్యతే కాకుండా..ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందడుగులు వేస్తూ పోలీస్ గా మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తున్నారు. సాంకేతికతను జోడించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి గ్రామాలలో నేరాల నియంత్రణ రేటును తగ్గించి ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించి ఔత్సాహిక యువతకు అండగా నిలిచారు.

# కబ్జాకోరల్లో రంగప్ప చెరువు శిఖంభూములు..!



మొదటిపేజీ తరువాయి

443, 444, 445 సర్వేనంబర్లలోని చెరువు అలుగుతోకూడుకుని మొత్తం 32ఎకరాల 18గుంటలు ఉండగా దీనికి సంబంధించి అధికారులు ఎటువంటి హద్దురాళ్లు ఏర్పాటు చేయకపోవడంతో చెరువు శిఖం భూములు కబ్జాకోరల్లో చిక్కుకుని భూములను కొందరు కబ్జాదారులు వారి ఇష్టారీతిన కబ్జాకు గురిచేస్తూ వాటిని ప్లాట్లుచేస్తూ విక్రయించినట్లు సమాచారం. శివారు సర్వే నంబర్లలో ఎన్నో వ్యవసాయ భూములను ఎటువంటి అనుమతులు లేకున్నాకూడా బఫర్‌జోన్‌లో ఉన్నాకూడా వాటిని లే ఔట్ పర్మీషన్ లేకుండానే ప్లాట్లుగా చేసి విక్రయించినట్లు తెలిసింది. ఈవిషయమై అప్పటి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినాకూడా అక్రమార్కులు ఆపకుండానే ప్లాట్లను విక్రయించినట్లు సమాచారం. రంగప్పచెరువు శిఖం భూముల విషయమై అధికారులకు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో కొద్దిరోజుల్లో రంగప్పచెరువు కనుమరుగయ్యే అవకాశం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. జనగామ జిల్లాగా ఏర్పడినా జిల్లాకేంద్రంలోని ప్రజలకు మాత్రం ఆహ్లాదంకోసం, సేద తీరేందుకు కనీసం ఒక్క పార్కు కూడా లేకపోవడంతో జిల్లాప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వ పాలనలో బతుకమ్మ కుంటను అభివృద్ధి చేసినా అది జనగామలోని కొంతప్రాంత మేర ప్రజలకు మాత్రం ఉపయోగంలోఉంది. కాగా, జనగామ స్టేషన్ పరిసర ప్రాంత ప్రజల ఆహ్లాదంకోసం రంగప్పచెరువును పార్కుగా ప్రతిపాదనలు ఉన్నాకూడా ప్రభుత్వ అధికారుల పట్టింపులేకపోవడంతో అదే అదనుగా భావించిన కొందరు అక్రమార్కులు చెరువు శిఖం భూములను కబ్జాచేస్తుండడంతో జిల్లా అభివృద్ధి కుంటుపడుతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అందుబాటులో రంగప్పచెరువు ఉన్నాకూడా ఎటువంటి అభివృద్ధి ప్రణాళికలు లేకపోవడంతో చెరువునీరు లేక ఎండిపోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రంగప్పచెరువుపై దృష్టిసారించి స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని భూములను కబ్జాకోరుల్లోకి వెళ్లకుండా రంగప్పచెరువుకు సంబంధించిన భూములను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సత్వరం కబ్జాకోరుల నుంచి విడిపించి చెరువు హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, అదేవిధంగా రంగప్పచెరువు వద్ద పార్కు ఏర్పాటుపట్ల చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## గడ్డం వెంకటస్వామి కుటుంబాన్ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు లేదు



కాటారం, ప్రభాతవార్త :

మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక)కుటుంబం అంటే కన్నతల్లి లా గా ఉండే కుటుంబం బాన్ని విమర్శించే స్థాయి. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.కు లేదని కాటారం మండల మాల మహానాడునాయకులు. పంతకాని సడవ లి.మెండ మల్లి కార్జున రావు. పంత కాని లస్మయ్య.బోడబాపు.పంతకాని చిన్నసడవలి. బాణాల మల్లేష్.లుఆగ్రహం వ్యక్తం చేశారు. కాక 70సంవత్సరాల నుండి కాంగ్రెస్పార్టీక ి ఉన్నంత అనుభవం ఉందని. నీకు ఎమ్మెల్సీ పదవి ఇప్పించింది కాకనే కదా అని గుర్తుచేశారు. అయినా అధిష్టానం నిర్ణ యం ప్రకారమే రాష్ట్రముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి.నేతృత్వంలో మంత్రి పదవులు అందిస్తారని.నీవు మాట్లాడింనా విమర్శ లు ఎలా ఉన్నాయంటే అధిష్టానం తప్పు నిర్ణయం తీసుకున్న దని ఉన్నట్టుగా ఉం దని.నీవు సోనియా గాంధీ.రాహుల్ గాంధీ కన్నాగొప్పోనివాలని. సోయిలేనిమాటలు మాట్లాడడం సరికాదని.హెచ్చరించారు. కాకాతో పోల్చుకుంటే నీవెంత నీబతుకుఎంత అని. మండిపడ్డారు. నీవు కాంట్రాక్టర్ గా ప నిచేసి నాసిరకం నాణ్య తలేని పనులు చేయించి.మోసాల లతో నీవు ఎదిగావని నీ స్థాయి ఏమిటో మాకు తెలుసు అని అ న్నారు.కాకా కు టుంబాని కి జోలికి వస్తే స హించేది లేదని ఖబర్దార్ ప్రేమ్ సాగర్ రా వు.నీవుమాట్లా డినమాటలు వెనక్కి సుకోవాలని. వారు డిమాండ్ చేశారు.

# అన్నదాతలపై ప్రకృతి కన్నెర్ర నేలకొరిగిన పంటలు

మొదటిపేజీ తరువాయి

నివేదికలు తయారు చేస్తుంటే మారో పక్క మళ్లి ప్రకృతి అన్నదాతలపై పగపట్టినట్లు కన్నెర్ర చేసి మరోమారు అకాల వర్షం గాడుపు దుమారంతో ఉన్న పంట అంతా సైతం వర్షార్పణంగా మారడం పలువురి గుండెను కదిలించింది. ఇదిలా ఉండగా గతంలో రాలిన మామిడి పంట కొన్ని టన్నుల్లో ఉంటే మంగళవారం విచిన గాలులకు, వర్షానికి గతంలో కంటే రెట్టిపు టన్నుల మామిడి పంట రాలిపోయింది. దీంతో మామిడి రైతులు కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న చేల్లు సైతం గాడుపు దుమారానికి నేలపై పడిపోవడంతో చేతికందాల్సిన పంట పాడైపోయిందని అన్నదాతలు కన్నీటి పర్యాంతమయ్యారు. వ్యవసాయ శాఖాధికారులు ఓ పక్క పంట నష్టాన్ని అంచనా వేస్తుంటే ఉద్యానవన శాఖాధికారులు ఇప్పటి వరకు పండ్ల తోటల్లో రాలిపోయిన పంటపై కన్నెత్తయిన చూడకపోవడం బాదాకరమని బాదిత అన్నదాతలు తమ బాదను వెల్లబుచ్చుతున్నారు. మంగళవారం రాత్రి వీచిన బలమైన గాలులతో పాటు వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో ఇంటి పైకప్పులు ఎగిరిపోవడంతో పాటు ఇంటి గోడలు కూలి కొన్ని కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం వెంటనే ఈ విపత్తుపై ప్రత్యేక దృష్టిపెట్టి సంబంధిత అధికారులతో వెనువెంటనే పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం బాధిత రైతులకు అందేలా చూడాలని అదేవిధంగా కూలిపోయిన గృహాల బాదితులకు పైలెట్ ప్రాజెక్టు గ్రామాలతో సంబంధం లేకుండా వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరి చేసి ఆ ఇండ్లను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మరో పక్క మండలంలోని పలు గ్రామాల్లో వీచిన బలమైన గాలులతో రోడ్లపై భారీ వృక్షాలు కూలి రాకపోకలకు అంతరాయం కలిగింది. కొన్ని చోట్ల విద్యుత్ స్థంబాలు కూలడం విరిగిపోవడం జరగడంతో పలు గ్రామాల్లో విద్యుత్ కాంతులకు చిరునామా లేకుండా పోయింది. విద్యుత్ సిబ్బంది అహర్నిలషలు శ్రమించి విరిగిన స్థంబాల స్థానంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి యుద్ధ ప్రాతిపాదికన విద్యుద్దీపాలను వెలిగించి అందకారంలో ఉన్న గ్రామాలకు విద్యుత్‌ను అందించే విధంగా చర్యలు చేపడుతున్నారు. మొత్తానికి మండలంలోని మంగళవారం రాత్రి వీచిన బలమైన గాలితో పాటు వర్షాలకు మండల ప్రజలు అతలాకుతలం అయ్యారు.

## కార్యదర్శుల నిరక్ష్యానికి...

# షోకాజ్ మెమో...

మొదటిపేజీ తరువాయి



మంత్రి ఇలాకాలో వివాదాస్పదంగా కార్యదర్శుల పనితీరు అనే ఆరోపణలపై విచారణ జరిపిన అధికారులు విధులకు హాజరు కాకుండా, గ్రామపంచాయతీ అభివృద్ధిలో పాలు పంచుకోకుండా, గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణ చేపట్టకుండా విధులలో నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ మెమో అందజేయడం కార్యదర్శులు తీవ్ర చర్చాంశనియమైందని వినికిడి. మండల పంచాయతీ అధికారికి కూడా షోకజ్ మెమో అందజేశారు.

### గ్రామపంచాయతీలో కుంటుబడ్డ అభివృద్ధి...

గత కొంతకాలంగా ములుగు జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై జిల్లా స్థాయి అధికారులు యంత్రాంగం పట్టు తప్పిందనే ఆరోపణలు వినబడుతున్నాయి. కార్యదర్శులు గ్రామ పంచాయతీలకు వెళ్లకుండానే అధికారులను మాయ చేస్తున్నా జిల్లా పంచాయతీ అధికారులు గ్రహించకపోవటం జిల్లా అధికారుల నిరక్ష్యానికి పరాకాష్టా అని ప్రజలు అంటున్నారు మొర్రవానిగూడెం, వీరభద్రారం, అలుబాక, రామచంద్రాపురం కార్యదర్శులకు షోకాజ్ మెమో అందజేసి చేతులు దులుపుకోవడంతోనే అధికారులు సరిపడతారా, జిల్లాలోని మిగిలిన గ్రామపంచాయతీలకు కార్యదర్శులు సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్న అంశాన్ని గుర్తిస్తారా చూడాలని ప్రజలు అంటున్నారు...




# శిరస్త్రాణం... మీ కుటుంబానికి రక్షణాస్త్రం...

మొదటిపేజీ తరువాయి



ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కోసం వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి విడిది గృహంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ శివ ఉపాధ్యాయ ఐపిఎస్ హాజరయ్యారు.ఏఎస్పి కి సిఐ బండారు.కుమార్,ఎస్సై కొప్పుల.తిరుపతి రావు, వార్తా దినపత్రిక ములుగు జిల్లా బృందం స్వాగతం పలికారు

### రోడ్డు భద్రత నియమాలు పాటించడం వ్యక్తిగత భాధ్యత...

### ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్.



రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖా పాఠశాలలు, కాలేజీలలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వ్యక్తిగత బాధ్యత అన్నారు.ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత పై అవగాహన సదస్సుకు హాజరైన వాహనదారులకు వివరించారు.దేశంలో ప్రతి యేటా లక్షా ఎనభై వేల మంది ప్రమాదాల భారిన పడి చనిపోతున్నారని అయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి పది నుండి పదిహేను వేల మంది ప్రమాదాలకు గురై చనిపోతున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 2014 లో 71,52,803 వాహనాలు ఉండగా 2024 నాటికీ 1,71,41,898 వాహనాలు కొనుగోలు జరిగాయాని ఏడాది 18 వేల కొత్త వాహనాలు కొనుగోలు చేస్తున్నారని ఆయన వివరించారు.శిరస్త్రాణం... మీ కుటుంబానికి రక్షణాస్త్రం అని అన్నారు.రోడ్డు ప్రమాదంలో ఇంటి యజమాని మృతి చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నభిన్నమవుతుందని తెలిపారు.ఆ ప్రమాదంలో కుటుంబ యజమాని హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే పెను ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉందని అన్నారు.

### హెల్మెట్ ధరించడం ద్వారా 90 శాతం ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చు...

### సిఐ బండారి.కుమార్

రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా మద్యం సేవించి అజాగ్రత్తగా, అతివేగంగా,ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల అత్యధికంగా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా తొంభై శాతం ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చునీ,రోడ్డు పై ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం,వేగాన్ని నియంత్రించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని యువతకు, ప్రయాణికులకు వివరించారు.లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్ట విరుద్ధం అన్నారు.రహదారిపై ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా పెద్ద నేరం అన్నారు. ఇతరులకి గాని, మైనర్ పిల్లలకు కానీ వాహనం ఇచ్చినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమాని కూడా చట్టరీత్యా శిక్షకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.

### రోడ్డు భద్రత నియమాన్ని పాటించు... మీ కుటుంబాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించు... ఎస్సై కొప్పుల తిరుపతి రావు

రోడ్డు భద్రత నియమాన్ని పాటించి, ప్రమాదాల నుంచి మిమ్మలి మీ కుటుంబాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. అకస్మాత్తుగా ఎవరైనా ప్రమాదానికి గురై పడిపోతే 108 కు సమాచారం ఇవ్వండని ప్రజలకి ,వాహనదారులకి తెలిపారు. క్షతగాత్రుడిని సమీపంలోని హాస్పిటల్ తీసుకెళ్లడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చున్నారు. తద్వారా ప్రభుత్వం నుండి కొంత నజరానా కూడా పొందే అవకాశం ఉందన్నారు.అతివేగం ప్రాణాపాయమన్నారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనం నడపడం వలన ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చున్నారు.

### వార్త దినపత్రిక సహకారంతో 100 హెల్మెట్ల బహుకరణ...

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతి గృహంలో నిర్మించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సుకి వార్త దినపత్రిక ములుగు జిల్లా బృందం 100 హెల్మెట్లు బహుకరించింది. ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ చేతుల మీదుగా వాహనదారులకు హెల్మెట్స్ అందజేసారు. అనంతరం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతి రావు సుమారు నూట యాభై మంది వాహనదారులతో వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారి పైన హెల్మెట్స్ ధరించి భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర మానవహారం నిర్వహించి, వాహనదారుల చేత రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, సిఐ బండారి.కుమార్,ఎస్సై కొప్పుల.తిరుపతిరావు, స్థానిక పాత్రికేయ మిత్రులు, వాహనదారులు, యువకులు, ములుగు జిల్లా వార్త బృందం పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు వాటర్ క్యాన్లు టవల్స్ పంపిణీ

### డ్రైవర్లు ఎండాకాలం తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### రీజనల్ మేనేజర్ డి. విజయభాను

*ఏప్రిల్ 16, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

వేసవికాలంలో డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకొని డ్యూటీలు చేయాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు వాటర్ క్యాన్లు, టవల్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎం పాల్గొని మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రతి ఉద్యోగి తగు జాగ్రత్తలు తీసుకొని డ్యూటీ చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లు ఎండ వేడితో పాటు, ఇంజన్ వేడీ తట్టుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని తెలుపుతు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తలకి టవల్ చుట్టుకోవడం తోపాటు మంచినీరు త్రాగుతూ ఉండాలన్నారు. ఇందుకు గాను ప్రతి డ్రైవర్ కు 5 లీటర్ల వాటర్ క్యాన్ , జ్యూట్ బ్యాగు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, టవల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్) కే. భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, హనుమకొండ డిపో ట్రాఫిక్ సూపర్వైజర్, నజియా సుల్తానా, మెకానిక్ సూపర్వైజర్ వి. చంద్రశేఖర్, టీఐ త్రీ గౌస్, ఏడీసీలు, డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.





## వేగవంతం గా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయండి

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వేగవంతం గా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో ఇండోర్ స్టేడియం ప్రాంతం లో సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను బుధవారం మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి పనులు కొనసాగుతున్న తీరు పట్ల మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులలో జాప్యం సరికాదని మేయర్ అన్నారు. పనులు త్వరితగతిన పుర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షి ంచాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ చుట్టు గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్చర్ అధికారిని మేయర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## పకడ్బందీగా గ్రామ రెవెన్యూ సదస్సులు

### తహసీల్దార్ గిరిబాబునేటి నుంచే గ్రామ రెవెన్యూ సదస్సులు

### భూ భారతి పైనే రైతుల ఆశలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టం అమల్లోకి తీసుకొచ్చింది. భూ భారతి (భూ హక్కుల రికార్డులు) చట్టం2025 ను ఈ నెల 14న ప్రారంభించింది. ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ సేవలను అందుబాటులో ఉంచనుంది. ఈ చట్టాన్ని ప్రకటించిన సందర్భంగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. దింతో మండల పరిధిలోని గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

**భూ సమస్యలపై అభ్యంతరాలను తెలిపి దరఖాస్తులు ఇవ్వాలి**

భూ భారతి చట్టం2025 వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో వెంకటాపూర్ మండల పరిధిలోని గ్రామాలలో నేటి నుండి 30 వరకు రెవెన్యూ సిబ్బందిలతో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో రైతులందరూ పాల్గొని కొత్త పాస్ పుస్తకాలు, కొత్త పాస్ పుస్తకాల వివరాలు తప్పుగా నమోదైన, వాస్తవముగా సాగులో ఉన్న భూమి కన్నా పాస్ పుస్తకంలో తప్పుగా నమోదైన, నిషేదిత జాబితా లో ఉన్న, సదాబైనమ క్రమబద్ధీకరణ, ఓఆరీ, 38ఈ, అసైన్మెంట్ భూమి, సర్వే సబ్ డివిజన్, భూసేకరణ సమస్యలు ఉన్న ప్రజలందరూ తమ అభ్యంతరాలను తెలిపి దరఖాస్తులు ఇవ్వాలని, మీ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించే తేదీల్లో రైతులందరూ అందుబాటులో ఉండి ఈ సదస్సులో పాల్గొనాలని తహసీల్దార్ సూచించారు.

**నేటి నుంచే గ్రామ రెవెన్యూ సదస్సులు**

నేటి నుంచి మండల పరిధిలోని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభం కానున్నాయి. గురువారం నర్సాపూర్ గ్రామంలో రైతు వేదికలో గ్రామ రెవెన్యూ సదస్సు ప్రారంభం కాగా.. 18న వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు అడవి రంగాపూర్ గ్రామపంచాయతీలో, 19న వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు రామంజాపూర్ యూపీఎస్ లో, 21న నల్లగుంట రైతు వేదికలో, లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీలో, 22న పాలంపేట గ్రామపంచాయతీలో మరియు తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో, 23న రామనతపల్లి గ్రామపంచాయతీ లో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని తహసీల్దార్ గిరిబాబు తెలిపారు.

**భూ భారతి పైనే రైతుల ఆశలు**

భూ భారతి రెవెన్యూ చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టం పైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ చట్టం రైతుల పాలిట శాపంగా మారనుందా..? లేక భూ సమస్యలకు చెక్ పెడుతుందా..? లేక ధరణి లాగా మారుతుందా..? అనేది కొన్ని రోజులు వేచి చూడాల్సిందే..






## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

*ఐనవోలు,ప్రభాతవా*

ఉరేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కక్కిరాల పల్లి గ్రామంలో బుధవారం చోటుచే సుకుంది.ఎస్సై పస్తం శ్రీనివాస్,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన కత్తెరశాల చందర్(40) కుటుంబ క లహాలతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడికి ఇద్దరు భా ర్యలు కత్తెరశాల మమత,శ్వేత క లరు.కాగా గత కొంత కాలంగా మొ దటి భార్య మమత మృతుడు చం దర్ కి దూరంగా ఉంటుంది.కుటుం బ కలహాల కారణంగా బుధవారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల సమాచా రం మేరకు ఘటన స్థలానికి చేరు కున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతుడికి ఇద్దరు కుమారులు రాజేష్,రోహిత్ ఉ న్నారు.




## అవాకులు చేవాకులు పేలితే ఊరుకునేది లేదు బిడ్డ

### పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి మా ధ్యేయం

### ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే యశస్విని

### మా విషయంలో చిల్లర ప్రచారాలు మానుకో

### మా కుటుంబ విషయాలు నీకెందుకు

### విరుచుకుపడ్డ ఝాన్సీ రెడ్డి

*రాయపర్తి, ప్రభాతవార్త :*

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ.450 కోట్లు నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. పాలకుర్తిలోని 50 పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, రాయపర్తిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించామని చెప్పారు. పెద్దవంగారాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటం వల్ల, వాటికి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

తమ పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసే రోజులు త్వరలోనే వస్తాయని చెబుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు."ఇన్ని రోజులు ఏం అభివృద్ధి చేశావో చెప్పాల్సిన అవసరం లేదు, నేను అభివృద్ధి చేసి చూపిస్తా," అని పేర్కొన్నారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ పనులను తన బాధ్యతలోనే పూర్తిచేస్తానని తెలిపారు. పైగా, రిజర్వాయర్ అంశంపై మరోసారి చర్చకు సిద్ధంగా ఉన్నానని, దయాకర్ రావు సిద్ధంగా ఉంటే ముందుకురావాలని సవాల్ విసిరారు.

తన నియోజకవర్గ అభివృద్ధే తన కర్తవ్యం అని స్పష్టం చేసిన ఆమె,"మా కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయొద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది," అని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాక, పాలకుర్తి ప్రజల పట్ల తనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తక్కువ ధర బియ్యం విషయంలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని వెల్లడించారు. "పార్టీ కాదు, అర్హతతోనే ప్రజలు ఎన్నుకుంటారు," అని స్పష్టం చేశారు.

ఇక నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒకే ఏడాదిలో బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలకు స్వతంత్రం వచ్చినట్లుందని వ్యాఖ్యానించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించడం ఖాయమని చెప్పారు."దయాకర్ రావు, నిన్ను మళ్లీ చిత్తుచిత్తుగా ఓడిస్తాం," అంటూ స్పష్టంగా హెచ్చరించారు. ఆయన పాలకుర్తిలో దోచుకొని, ఆస్తులను అమెరికాలో దాచి పెట్టాడని ఆరోపించారు. పైగా,



కుటుంబ వ్యవహారాల్లో మహిళలపై దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు."నువ్వు తయారు చేసిన కోవర్టులన్నింటికీ అంతు చూస్తాం. నీవు వేసిన పావులా పనిచేస్తున్న వారినీ వదిలిపెట్టం," అంటూ హెచ్చరించారు.

ఈ మీడియా సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గస్థాయి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## అకాల వర్షంతో అపార నష్టం

చిట్యాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలు చేతికందే సమయంలో వడగండ్లతో కూడిన వర్షం కురవడంతో రైతుల పంటలు దెబ్బతిన్నా యి. ప్రధానంగా అరటి, వరి పంటలు నేలమట్టమయ్యాయి. కళ్ళల్లో ఆరబోసిన మిర్చి, ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కొన్ని గ్రామాలలో రేకుల ఇండ్ల పైకప్పులు గాలి తీవ్రత లేచిపడ్డాయి. మండల కేంద్రానికి చెందిన శృంగారపు రంగాచారి సామెల్ మిల్ పై కప్పులు లేచిపడ్డాయి. ఏ లేటి రామయ్య పల్లికి చెందిన నిరోష ఇంటి పై కప్పు రేకులు పూర్తిగా లేచి కింద పడ్డాయి. అకాల వర్షం తో రైతులతోపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. జరిగిన నష్టాన్ని భరించలేక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరా కు రూ 30 వేలు చెల్లించి ఆదుకోవాలని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు.

## మా పార్టీ గద్దెలను కూల్చి వేస్తే, మీ గద్దెలు పగలడం తథ్యం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దెలను కూల్చితే,మీ గద్దెలు పగలడం తథ్యం అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హెచ్చరించారు. ఈ నెల 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలని కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడు, 11 వ వార్డు వేశాలపల్లి,భాస్కర్ గడ్డ, పెద్దకుంటపల్లి తండా ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రతి వార్డులో గులాబీ జెండా ఎగురవేసి ప్రతి ఒక్కరూ సభ స్థలికి చేరుకొని పార్టీ అధినాయకుడు చెప్పే సందేశాన్ని విని ప్రజలందరికి అర్థం అయ్యేలా ప్రచారం నిర్వహించాలని, ఈ సభ దేశ రాజకీయాన్ని శాసిస్తుందని తెలిపారు.ప్రజా స్వామ్యం పార్టీలకు సంబంధించి ప్రచారం చేసే హక్కును ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మా హక్కును త్యజించే హక్కు ఎవరికి లేదనీ,మా పార్టీ గద్దెలను కూల్చి శునకానందం పొందే మా శత్రువులకు హెచ్చరిస్తున్నామన్నారు.కేసీఆర్ పార్టీ బిఆర్ఎస్ పార్టీకు చరిత్ర ఉందనీ అన్నారు. తెలంగాణ తెచ్చి, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం చేసిన చరిత్ర మాకు ఉందని, ఇప్పుడు ప్రజలను మోసం చేసిన చరిత్ర, తిట్ల పురాణం, చరిత్ర ఉందనీ ఆరోపించారు.కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి పార్టీని బలహీనపరిస్తే రాజ్యమేలుతం అనే భ్రమలో ఉన్నారు. జంగేడు సెంటర్ లో నిలబడి ధైర్యంగా అభివృద్ధి చేసినం అని సగర్వంగా చెప్పగలం. మీరు ఏమీ చేశారో చెప్పే ధైర్యం లేక మా పార్టీ గద్దెలను కూల్చివేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తప్పక తిరిగి ఇస్తామని హెచ్చరించారు.



## ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

### ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా

### 27న ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం ఏప్రిల్ 16 ప్రభాత వార్త



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి తమ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. అనంతరం లక్ష్మారెడ్డి పల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక దృఢత్వం శాస్త్ర పరిజ్ఞానంపై పట్టుదల కలిగి ఉండాలి

నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త




విద్యార్థులు చదువుతో పాటు మానసిక దృఢత్వం, శాస్త్రపరిజ్ఞానంపై పట్టు సాధించాలని ఇంటర్నేషనల్ రేడియాలజిస్టు అపోలో హాస్పిటల్ డా.గిరగాని సురేష్ అన్నారు. బుదవారం గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో పర్సనాలిటి డెవలప్మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం పిల్లలకు కేవలం చదివే కాదు చదువులతో పాటు మానసిక దృఢత్వం శాస్త్రపరిజ్ఞానం కృషి పట్టుదల కలిగి ఉండాలని విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురికాకుండా మానసకింగా కృంగిపోకుండా వాటిని అధిగమిస్తూ ఉత్సాహంగా విజయతీరాలను చేరుకోవాలని పిల్లలకు ఈ సదస్సు ద్వారా తెలియపరిచారు. తన జీవితంలో అనుభవాలను పిల్లలకు ఉదాహరణగా చెప్పుతూ ప్రస్తుత సమాజంలోని విజయాలను జోడిస్తూ విద్యార్థులకు కావలసిన పరిజ్ఞానాన్ని అందించారు. మాధవశంకర్, డా.జయుడు, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ కిరణ్, రాహుల్, ప్రిన్సిపాల్ టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ఇటీవల నర్సంపేట సొసైటి మాజీ చైర్మన్ డిసిసిబి మాజీ డైరెక్టర్ కొయ్యడి లక్ష్మయ్య సతీమణి విజయలక్ష్మి మృతిచెందగా బుదవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, బిజెపి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి కంబంపాటి పుల్లారావు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, ప్రముఖ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, టియుడబ్ల్యూజే మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుళ్లపెల్లి ఉపేందర్‌గౌడ్‌తో పాటు కొయ్యడి రాజేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు భారీ నష్టం

### -ఈదురుగాలులతో విరిగి పడిన విద్యుత్ స్థంబాలు

దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



రాత్రి కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న, వరి, మిర్చి కల్లాలు మొక్కజొన్న బస్తాలు తడిచి ముద్దయ్యాయి. ఈదురుగాలులకు మౌసంపల్లి గ్రామానికి డోలె రాజు రేకులు రాత్రి ఈదురుగాలుకు రేకులు పూర్తిగా లేచి పోయినాయి. మక్కలు, వడ్లు, నిరపకాయలు భారీ వర్షానికి తడిసాయి, ఇదే గ్రామానికి చెందిన కుసుంబ రాజేందర్, ఇదే గ్రామానికి చెందిన నాలగాని ఇంద్రదేవ్ రేకులు ధ్వంసమయ్యాయి. మిట్టపల్లి రవిచందర్ రేకులు కొట్టుకొని పోయాయి. లక్కమారుపల్లి గ్రామానికి చెందిన ఎండి. సర్వర్ రేకులు ఈదురుగాలులకు లేచిపోయాయి. బండారిపల్లి గ్రామానికి చెందిన వల్లాల భాస్కర్ అనే రైతు రెండు ఎకరాల వరి పంట నేలవాలిపోయింది. తొగర్రామయ్యపల్లికి చెందిన దాసరి రాజన్న రెండు ఎకరాల మొక్కజొన్న పంట ఈదురుగాలులకు నేలవాలింది. పీజీతండా గ్రామంలో ఈదురు గాలులకు చెట్లు విరిగి ఇండ్లపై పడ్డాయి. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ నాలుగు విద్యుత్ స్థంబాలు రెండ్లు చెట్లు విరిగిపడ్డాయి. తిమ్మంపేట గ్రామంలో ఈదురుగాలులకు పాలడుగుల రామయ్య, రాజు అనే రైతుల మొక్కజొన్న బస్తాలు తడిచి ముద్దయ్యాయి. నాచినపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయంలో ఈదురుగాలకు పూర్తిగా విరిగిపోయింది. రైతుల పంటలు చేతికందే ముందు అకాల వర్షాలతో నేలవాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. బాదిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. పంటలు నష్టపోయిన రైతుల సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు అందేవిధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



వేసవి కాలంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించి ఓపీ ఫార్మసిస్టు గది, ప్రసవాల గదిని చూశారు. అనంతరం వెంకటాపురం, దుగ్గొండి ఉపకేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు వ్యాది నిరోదక టీకాలు వేయిస్తే క్షయ, దనుర్వాతం, కోరింతదగ్గు రాకుండా ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రజలు 9గంటల నుండి 11 గంటల వరకు వ్యవసాయ పనులు ముగించుకొని ఇండ్లలోకి రావాలన్నారు. బయటికి వెళ్లే ముందు తలకు తలపాగ కట్టుకొని వెళ్లాలన్నారు. ఈ వేసవిలో నూలు దుస్తులు వేసుకొని బయటికి వెళ్లాలన్నారు. ఉపకేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలన్నారు. ఈ నెల 21న ప్రత్యేక టీకాల కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు తప్పకుండా వేయించుకోవాలన్నారు. ఈ టీకాలు వేయించడం వల్ల ప్రాణాంతక వ్యాదుల నుండి కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, హెచ్ఈవో సాంబయ్య, ఫార్మసిస్టు విజయలక్ష్మి, విజయసాగర్‌రెడ్డి, రవీందర్, ఎల్టీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

గార్ల, ఏప్రిల్16 ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం కింద ఉపాధి పనులు చేస్తున్న చోట ఉపాధికూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని అఖిల భారతరైతుకూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.సక్రు అన్నారు. మండల పరిధి సత్యనారాయణపురం, చిన్నకిష్టాపురం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీపనులను న్యూడెమక్రసి, ఏఐకెఎంఎస్ కమిటి,ల ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో సందర్శించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉపాధిహామీ నిధులను తగ్గిస్తు పథకాన్ని రద్దుచేయాలనే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కూలీలకు కనీస వేతనం 600రూ.లు ఇవ్వాలని, పనిప్రదేశంలో తాగునీటి వసతి, నీడవసతి, మెడికల్ కిట్,లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పనులను 200ల రోజులకు పెంచాలని, ప్రమాదవశాత్తు పనిద్రేశంలో మరణిస్తే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మృతిచెందిన కుటుంబానికి 50లక్షల ఎక్సిగ్రేషియా ఇవ్వాలనిపెండింగ్ లేకుండా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శారధ, రాధా, భారతి, కలావతి, నాగేశ్వరావు, రామకృష్ణ, మల్లికాంబ, హుస్సేన్, లక్ష్మి తదితరులున్నారు.

## జెన్పాక్ట్ నియామకాలలో సత్తాచాటిన పింగిళి కళాశాల విద్యార్థులు! ప్రొ బి చంద్రమౌళి

*ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం) ఏప్రిల్ 16:*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కామర్స్ అండ్ వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం మరియు తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నేడు



ప్రముఖ కార్పోరేట్ సంస్థ జెన్ ప్యాక్ సంస్థలో నియామక పత్ర ప్రధాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షత వహించి మట్లాడుతూ ప్రముఖ బహుళ జాతి సంస్థల్లో ఒకటైన జెన్ ప్యాక్ట్ ద్వారా 56 మంది బీకాం మరియు బి బి ఏ విద్యార్థినిలు 60 గంటల శిక్షణా కార్యక్రమాన్ని పొంది అందులో 17 మంది విద్యార్థినులు నియమితులు కావటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. జెన్ ప్యాక్ట్ కార్యక్రమ ముఖ్యఅతిథి జెన్ ఫ్యాక్ట్ సంస్థ శిక్షణాధికారిణి మంజుల షిండే మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యార్థినిలు మరే ఇతర కార్పొరేట్ సంస్థలకు తీసిపోని విధంగా అత్యున్నత స్థాయిలో తమ యొక్క ప్రతిభను కనబరిచి నియమితులు కావడం ప్రభుత్వ కళాశాలలో మొట్టమొదటిసారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా.ఏ.సారంగపాణి మాట్లాడుతూ జన్ ఫ్యాక్ట్ సంస్థతో కుదుర్చుకున్న ఎంఓయూ లో భాగంగా ప్రతి విద్యార్థికి శిక్షణ మరియు నియామక ప్రక్రియ ప్రతి సంవత్సరం కొనసాగుతుందని దీనికి అనుగుణంగా విద్యార్థినిలు తమ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెన్ ప్యాక్ట్ సంస్థ ట్రైనర్లు సురేష్ మరియు సయ్యద్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, భోధన మరియు బోధనేతరసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

*హసన్ పర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త.*

రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో. ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హసన్ పర్తి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. సిపిఎం. పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు పాల్గొని మాట్లాడారు. సర్వేలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంఇచ్చిన 6. గ్యారంటీలను అమలు కావడంలేదని ఆయన అన్నారు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఆయన అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి అక్కడే సర్వే చేసి ఇల్లు, ఇళ్ల స్థలము ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలోని సర్వేలు చేయగా గ్రామాలలో ముఖ్యమైన సమస్యలు వచ్చాయి. మంచినీళ్ల సౌకర్యం మరియు మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలోని అందడం లేదని ఆయన అన్నారు. కొన్ని గ్రామాలలో చేతిపంపులు పాడై ఉన్నాయని, వాటిని త్వరగా బాగు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ హసన్ పర్తి మండల కమిటీ సభ్యులు పుల్లఅశోక్ మాట్లాడుతూగ్రామాలలోని స్థానిక సమస్యల పైన సర్వేలు నిర్వహించారు. కొన్ని గ్రామాలలోవీధిలైట్లు లేవు కొన్ని గ్రామాలలో వీధిలైట్లు ఉన్న అవిటిని ఆపు చేసేవారు లేరు. కోతులు విపరీతంగా ఉన్నాయి. వీధి సింహాలు అధికంగా ఉన్నాయని వాటిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఎద్దేవా చేశాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, గబ్బెటిసతీష్ జూకంటి పద్మ వేలు సుమను దేవరకొండ రమేష్, వేలు రజిత, నాంపల్లి మోనిక, పార్టీ కార్యకర్తలు సమ్మక్క శ్రీవాణి . లలిత. అనిఫా. రమ. శ్రీనివాస్ వివిధ గ్రామాల ప్రజలు సుమారు 100 మంది పైగా పాల్గొన్నారు.



## శాయంపేటలో గాలి,వాన బీభత్సం.

### చేతికొచ్చిన పంటలు నేలపాలు.

### తీవ్ర పంట నష్టంతో రైతుల ఆవేదన.

*శాయంపేట, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలంలో మంగళవారం రాత్రి ఈదురుగాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. ఈ అకాల వర్షం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. విపరీతమైన ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేల రాలడంతో తమకు తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఒక గంటపాటు విరామం లేకుండా





ఉరుములు, మెరుపుల గాలి, వానకు ఇంటి పై కప్పులు కూలిపోయి నిత్యవసర సరుకులు తడిసి ముద్దై ప్రజలు రాత్రంతా బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని గడపాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు ఆరుగాలం శ్రమించి వరి, మొక్కజొన్న, అరటి పంటలను కల్లాల్లో చూసుకుని ఇక తమ కష్టాలు తీరుతాయని భరోసాతో ఉన్న రైతులకు ఈ అకాల వర్షంతో రైతన్నల ఆశలను అడియాశలు చేశాయని వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ అకాల వర్షంతో నష్టపోయిన బాధ్యత కుటుంబాలను, రైతులను ఆదుకోవాలని కోరారు. !! ఈదురు గాలులకు నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు. మండలంలోని మైలారం, పెద్దకోడేపాక, కొప్పుల, పత్తిపాక, హుస్సేన్ పల్లి, శాయంపేట, గట్లకానిపర్తి, తహరాపూర్, కొత్తగట్టు సింగారం గ్రామాలలో మంగళ వారం రాత్రి గాలివానకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏవో ఆదేశాల మేరకు మండలంలోని వివిధ రైతు వేదికల్లో విధులు నిర్వహిస్తున్న ఏఈఓ లు అర్చన, అన్వేషు, రాకేష్ లు గాలి, వానకు నష్టం జరిగిన ప్రదేశాలను సందర్శించి నష్ట తీవ్రతను వెల్లడించారు. అందులో మొత్తం 347 ఎకరాలు వరిపంట (245మంది రైతులుగా). 57 ఎకరాల మొక్కజొన్న (38మంది రైతుల). 30ఎకరాలు అరటి తోట (15మంది రైతుల) దెబ్బతిన్నాయని తెలిపారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ హామీ హర్షనీయం.

### ఎమ్మెల్యే గండ్రకు పాలాభిషేకం.

*శాయంపేట, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలో బుధవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శాయంపేట లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థల, భవన ఏర్పాటు చేయాలని 2022 లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 2023లో అప్పుడున్న ప్రభుత్వం జీవో నెంబర్ 58 తీసుకురాగా ఆ జీవో ప్రకారం ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి భవన నిర్మాణాన్ని చేయాలని దళిత సంఘం నాయకులు మారపెల్లి క్రాంతి కుమార్ ఆన్ లైన్ లో దరఖాస్తు చేయగా రెవెన్యూ అధికారులు దరఖాస్తు పరిశీలించి సర్వే నిర్వహించారు. అంబేద్కర్ స్థల, భవన నిర్మాణానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిన మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థలంతో పాటు భవన నిర్మాణం పది రోజులలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గండ్ర సత్యనారాయణ రావుకి దళిత సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడని తెలిసేలా అన్ని వర్గాల ప్రజలకు ఈ భవనం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య, బీసీ నాయకులు దామెరకొండ కొమురయ్య, స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారేపల్లి మనోజ్, సీనియర్ జర్నలిస్ట్ ఆంకేశ్వరపు ఐలయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికిళ్ల దేవయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్, బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, దళిత సంఘం మండల నాయకులు మారపెల్లి విజయ్, మార పెల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అండ ఎర్రజెండా.. సోషలిస్టు వ్యవస్థ ..

### నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యంకర్రే బిక్షపతి భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి

*ప్రభాతవార్త సుబేదారి:..*

దేశంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైనదని కర్రే బిక్షపతి తెలిపారు. బుధవారం ఈరోజున కాజీపేట మండల 31డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతంలో సిపిఐ న్యూశాయంపేట శాఖా మహా సభకు హనుమకొండ జిల్లా సమితి సభ్యులు, వేల్పుల సారంగపాణి, అధ్యక్షతన మహాసభజరిగింది సమావేశమునకు ముఖ్య అతిథిగా కర్రే బిక్షపతి భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే చర్యల్ని తీవ్రంగా ఖండించారు వ్యతిరేక చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలు ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలు తీసుకొస్తూ ముస్లింల పైన రైతుల పైన దళితులపైన దాడులు కొనసాగించడానికి ప్రజాస్వామిక వాదులు తిప్పి కొట్టాలన్నారు 16 లక్షల కోట్ల రూపాయల్ని పెట్టుబడిదారీ వర్గాలకి రుణాలు మాఫీ చేసి మేము పెట్టుబడిదారీ వర్గం తరపున అని చెప్పిన మోడీ ప్రభుత్వాన్ని 99 శాతం గా ఉన్న కార్మిక వర్గం ఒక్క శాతంగా ఉండే అటువంటి పెట్టుబడిదారి వర్గాన్ని కూలదోసి శ్రామిక శ్రేయో రాజ్యం అయినటువంటి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి వర్గ పోరాటాలని తీవ్రతరం చేస్తామని తెలిపారు పేదలు ధనికుల మధ్య తీవ్ర అంతరాలు దీనికి దారితీస్తాయని పేర్కొన్నారు పేద ప్రజల అండ ఎర్రజెండా ప్రతి శ్రామిక జన వాసాలలో ఎగురుతూనే ఉంటుందన్నారు అనంతరం మద్దెల ఎల్లేష్ హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మాట్లాడుతూ న్యూ శాయంపేట పేదలు గుడిసెలు వేసుకొని 15 సంవత్సరాలుగా ఎండలో వానలో కష్టాలు ఎదుర్కొంటున్నారని ఈ గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని, అదేవిధంగా ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూములన్ని అన్యాక్రాంతం అవుతున్నాయని అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా ఇలా నిర్మాణం చేపట్టాలని స్థానికులకే ప్రభుత్వం నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్స్ లను కేటాయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మే నెల 26 27 తేదీలలో హనుమకొండ జిల్లా మహా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు న్యూ శాయంపేట సిపిఐ శాఖ నూతన కమిటీ ఎన్నిక జరిగినది శాఖ కార్యదర్శిగా వేల్పుల సారంగపాణి, సహయ కార్యదర్శిగా లక్కాకుల రాము, కోశాధికారిగా, వేల్పుల వీరేశం , కార్యవర్గం సభ్యులుగా మద్దెల శ్రీనివాస్ , పిండి డి శ్రీనివాస్, వేల్పుల వసంత, మహేష్, గద్దల కోమల, శాఖ సమావేశంలో సిపిఐ సహకారదర్శి మద్దేల ఎల్లేష్, జిల్లా, ఎ.ఐ.యస్.ఎఫ్, జాతీయ నాయకులు స్టాలిన్, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల బిక్షపతి సహాయ కార్యదర్శి మాలోతు శంకర్ ఎన్నుకోవడం జరిగినది



# ధరణి పోర్టల్ కు భూమాత పోర్టల్ కు చాలా తేడా

**నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం.**
**పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు**
**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

**ములుగు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూమాత పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్త్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో



కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. ప్రస్తుతం మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూమాత పోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తివేసే కుట్రలను విరమించు కోవాలి,

**జంపాల రవీందర్**

**ములుగు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** సహజ, ప్రమాధ మరణాలకు ఒకేరకమైన పరిహారాలు అందించాలని డిమాండ్ ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర భవణ నిర్మాణ కార్మిక సంఘం ములుగు జిల్లా ద్వితీయ మహసభ కా,,పి కొండయ్య అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవణములో జరిగినది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ,భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తివేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు అనేక పోరాటాల ఫలితంగా భవనిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగినది అన్నారు దాని ద్వారా బోర్డు లో సభ్యత్వం పొందిన కార్మికులకు పరిహారాలు అతి తక్కువగా ఉన్నాయి అలాగే సహజ మరణానికి ఒక రకం,ప్రమాధ మరణాలకు మరో రకంగా పరిహారాల చెల్లిస్తున్నారు ఇది అన్యాయం అన్నారు మరణాలు ఎలా జరిగినా మనిషి కనిపించడు కాబట్టి ఎలాంటి మరణం సంబవించినా రూ,, 10,00000 లక్షలు చెల్లించాలని అలాగే వివాహలకు,ప్రసూతికి రూ,,1,50,000/ అంగవైకల్యానికి రూ,,600000/ లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే భవణ నిర్మాణ కార్మికులకు రోగనిర్ధారణ పరీక్షల పేరుతో కోట్లాది రూపాయలు ప్రైవేటు సంస్థలకు



దొచిపెట్టే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు దాని మూలంగా సంక్షేమ బోర్డు లోని డబ్బులు దుర్వినియోగం అవడమే కాకుండా ఆ పరీక్షల వలన కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదు అన్నారు అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గా పోలం కొండయ్య, ప్రధాన కార్యదర్శి గా కొక్కుల రాజేందర్,గారలతో పాటుగా మొత్తం తొమ్మిది మంది తో ఎన్నుకోవడం జరిగినది,ఈ సమావేశంలో పాల్గొన్న వారు, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యదర్శి బండి నర్సయ్య, జిల్లా కోశాధికారి శ్యామల దేవేందర్, సిపిఐ ములుగు మండలం కార్యదర్శి ముత్యాల రాజు,జక్కుల అయిలయ్య, శ్యాంసుందర్, ఇంజం కొమురయ్య, సర్వేశ్వరరావు,కంగల రామయ్య, అజయ్, దేవేందర్, మల్లమ్మ,కొయ్యడ లక్షి ్మ, పధ్మ,స్వరూప,రవి, దేవేందర్,మల్లు, తదితరులు పాల్గొన్నారు..

## పెండింగ్ డి.ఏలను వెంటనే చెల్లించాలి

**టీ ఈ ఏ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ**



**ములుగు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** పెండింగ్లో ఉన్న మొత్తం 5 డి ఏ లను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుళ్లగట్టు సంజీవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో కార్యక్రమంలో మాటా ్లడుతూ మరి కొన్ని రోజుల్లో ఆరవ డి ఏ పరిమితి కూడా దగ్గరికి వస్తున్నది. ఇప్పటికే చెల్లించాల్సిన 5 డి.ఏ 15.47!! శాతంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం సమయం ప్రకారం ఉద్యోగ,పెన్షన్ దారులకు డి. ఏ చెల్లిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటికి కారణాలు చెబుతూ డి.ఏ లను చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదని వారు అన్నారు. ఎన్నికలలో హామీ ప్రకారం పెండింగ్ డి ఏ లతో పాటుగా పిఆర్సి కూడా ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఉద్యోగులే ఆలోచించుకోవాలని అనడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే ఈ పిఆర్సి వాయిదాలతో, డి ఏ చెల్లింపులు చేయకపోవడ్ వల్ల ఒక్కో ఉద్యోగి ఉపాధ్యాయుడు వేల రూపాయలు ఆర్థికంగా నష్టపోయారు అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి పెండింగ్ డి ఏ లను చెల్లించడంతో పాటు పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి మెరుగైన పిఆర్సి ఓకేనా నీ ప్రకటించాలని కోరారు. ప్రజాప్రభుత్వ ఏర్పాటులో ఉద్యోగ ఉపాధ్యాయుల పాత్రను ఎరిగిన గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యోగుల డిమాండ్స్ పట్ల సానుకూలంగా స్పందించి వారిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

## దశదిన కర్మలకు హాజరైన ధనసరి సూర్య

**మంగపేట ఏప్రిల్16,; ప్రభాత వార్త.**



ఈరోజు మంగపేట మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ జనగం రామ్ చందర్ రావు తల్లి అనసూర్యమ్మ ఇటీవలే మరణించగా వారి దశదిన కర్మలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు దనసరి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి వివాలి అర్పించారు వారి కుటుంబానికి ప్రాఘడ సానుబూతి తెలియజేసారు. కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా అధికార ప్రతినిధి యాణయ్య,ప్రచార కమిటి చర్మెన్ జిల్లా, పూజరి సురేంద్ర బాబు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టి హ్యుమన్ రైడ్స్ చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి,నియొజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మారమ్ సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెస్సిడెంట్ చెట్టు పల్లి వెంకటేశ్వర్లు, సిద్దమ్మొట్టి వైకుంటమ్,పచ్చ షెశగిరి రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి భగవాన్ రెడ్డి,బిసి సెల్ మండల అద్యక్షులు ముత్తినెని ఆదినారయణ,మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,జిల్లా యూత్ నాయకులు అక్షిత్,బండారి లక్కి,ఎస్సి సెల్ అద్యక్షులు పల్లికొండ యాదగిరి,మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ రాజరత్నం మండల ఎన్ఎస్ యూ ఐ । అధ్యక్షులు బోడ జయరాజ్,వివిధ గ్రామాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ముకుందాం, కిరణ్, నాగార్జున, రాము,బొర్రయ్య, లాలయ్య, మండల నాయకులు వివిధ అనుభంద సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన భద్రాచలం మాజీ ఎంఎల్ఏ. పొదెం వీరయ్య.

**మంగపేట ఏప్రిల్16, ప్రభాత వార్త**



మంగపేట మండలంలోని యాలం నర్సింహరావు మృతి చాలా బాధాకరం రైతు కుటుంబాన్ని అండగా ఉంటా అని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య అన్నారు బుధవారం మంగపేట మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావు ఆత్మహత్యకు పాల్పడగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి బంధువులు కుడుముల లక్షి ్మ నారాయణ, తాటి కృష్ణ, నర్సింహులు, కొమరం రాంమూర్తి , చిట్టీమల్ల సమ్మయ్య, ముకుందం, పూజారి శ్రీనివాస్,అమిలి చంద్రం, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నరు

## ఉద్యమ కారుల ప్లీనరిని జయప్రదం చేయండి

**ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు చంటి.భద్రయ్య**



**ములుగు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**ఈ నెల 21 న హైదరాబాద్ లో జరుగు తెలంగాణ ఉద్యమ కారులు పొరం ఆధ్వర్యంలో జరుగబోయే ప్లీనరిని ములుగు జిల్లా ఉద్యమ కారులు జయప్రదం చేయాలని ఉద్యమ కారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్య మంత్రిని కోరుతూ హైదరాబాద్ లో ప్లీనరీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు అయి సంవత్సరం న్నర గడుస్తున్న ప్రభుత్వ ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన దినం వచ్చే జూన్ 2 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ,లేనట్లయితే ప్రభుత్వం పైన తిరుగుబాటుకు వెనుకాడేది లేదని అన్నారు. మరో తెలంగాణ పోరాటానికి ఉద్యమ కారులు సిద్ధం కావలసి వస్తుందని పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్

**ములుగు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా మాతంగి శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. జంపాల రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీలో జిల్లా అధ్యక్షుడిగా పోలం కొండయ్య, ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్ ప్రధాన కార్యదర్శిగా కొక్కుల రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్గా బండి నరసయ్యలు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని చెంపల రవీందర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన సూచించారు.

# జై బాపు, జై భీమ్, జై సం విధాన్ సన్నిహిక కార్యక్రమాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సం విధాన్ సన్నాయిక సమావేశాలు మండలంలో బుధవారం ప్రాజెక్టు నగర్ ముత్తాపూర్, రాఘవపట్నం రంగాపూర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జి లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి, వారు చేసిన త్యాగాల వలనే మనకు స్వాతంత్రం సిద్ధించింది అని, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించిందని, వారి విధానాలతో దేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా బైరెడ్డి భగవాన్ రెడ్డి రేగ కళ్యాణి మాట్లాడుతూ, జై బాపు జై భీమ్ జై సంవిధాన్



కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం కీలక పాత్ర పోషించిందని, గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తుట్లో పొపొడుస్తూ, ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ పై, స్వతంత్ర ఉద్యమం రథసారథి మహాత్మా గాంధీ పై నిజంగా వాక్యాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రజలు ఉమ్మడిగా మరో సత్య గ్రహాన్ని చేయాలని రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాని నిర్వహించాలని పిలుపు ఇవ్వడంతో, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పైడాకుల సూచనల మేరకు, గ్రామాలలో పాదయాత్ర నిర్వహించాలని నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తుందని అన్నారు. కార్య క్రమంలో పరిరక్షణకు పాటు పడతామని నాయకులు కార్యకర్తలు చేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే

ఇటీవల వచ్చిన అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం అని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు లందరికీ అండగా సీతక్క ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తెల్ల హరిప్రసాద్, కణతల నాగేందర్, పెండం శ్రీకాంత్, పగటిదల సాంబయ్య, ఆయా గ్రామ నాయ కులు, ప్రజా ప్రతి నిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని నడుమ కొలువుదీరిన మణికంఠుడు

మారుమోగిన శరణు ఘోష

అయ్యప్ప ఆలయానికి పోటెత్తిన భక్తజనం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలో అశేష జనవాహిని నడుమ బుధవారం ఉదయం 11.8 నిమిషములకు హరిహరసుతుడు అయ్యప్ప స్వామి కొలువుదీరాడు మండల కేంద్రంలోని వై జంక్షన్ నందు ఎంత వైభవంగా నిర్మించిన హరిహరసత్తులు అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలు ఈనెల 13 నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా వేద పండితుల కార్యక్రమాలు నిర్వహించి బుధవారం ఉదయం విఘ్నేశ్వర స్వామి నాగరాజు సుబ్రహ్మణ్యస్వామి మాలికాపుర రత్తమ్మ శివ స్వామి ధ్వజస్తంభ సైత అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేదమంత్రోత్స వాలను నడుమ భద్రకాళి ఆలయ పండితులు మల్లాది రామకృష్ణ శర్మ అర్చక బృందం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అష్టాదశ కల్యాభిషేకాలు సహస్ర



కలిశాభిషేకాలు హోమాలు జరిపించారు ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు స్వామి వారిని దర్శించి భక్తజనం పులకించారు సందర్భంగా స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ మండలాల గురుస్వాములు అయ్యప్ప భక్తులు దాతలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొలసాని గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ గురు స్వామి పర్వతాల లాలయ్య స్వామి బోడ సత్యం కునూరు అశోక్ గౌడ్ పిన్నింటి యాదిరెడ్డి రాజీవ్ రాజ్ ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ రామాలయం కమిటీ చైర్మన్ అలువాలశ్రీనివాస్ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ రామాలయం కమిటీ మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీ నారాయణ నాగేశ్వరరావు శర్మ సూర్యనారాయణ శర్మ అనంత భక్తకోటి జనం పాల్గొన్నారు అనంతరం జరిగిన కార్యక్రమంలో పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐశ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ సీఆర్పీఎఫ్ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు

# పట్టుబడిన పశువుల దొంగలు

,,!!ఆరుబొలోరాల్లో అక్రమ రవాణా

ఏనాటి నుంచొ ఈ దొంగ తరలింపు

,చత్తీష్ గడ్ నుంచి పశువుల తరలింపు

వాహనాలతొ పాటు రవాదారులు పట్టుబడే

పశులను భూపాలపెల్లి తరలింపు,

లక్షల రూపాయల సోమ్ము అక్రమ రవాణా.



**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 16** పశువులను అక్రమంగా తరలిస్తున్న పశువుల దొంగలు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెల్లితె తాడ్వాయిలోని జాతీయరహదారిపై పోలీసులు వాహనాలు తకూరగాయల. ఈక్రమంలొ నిలిచిన వాహనాలలో బోలొరాలు ఆగి ఉన్నాయి. వాటిలొ పశువులు దూడలు తరలిస్తున్నారు. ఆబోలొరాలలో ఎద్దులు, దూడలు అమ్మకానికి తరలిస్తున్నట్లు కనిపిస్తుంది. పోలీసులు గమనించి బోలొరా వాహనాలను పక్కకు పెట్టారు. మిగతావాహనాలు వెల్లినతర్వాత ఈబోలొరా వాహనాలను పరశీలించారు. దూడలు ఒక్కొక్క దానిలొ 67 ఎద్దులు దూడలు ఆవులు ఉన్నాయి. ఎక్కడినుంచి తెస్తున్నారని పోలీసులు ప్రశ్నించగా చత్తీష్ గడ్ రాష్టం, చర్లపల్లి తెస్తున్నామని తెలిపారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులకు వివరాలను వెల్లడించినట్లు తెల్సింది. లక్షలా రూపాయలు సోమ్ముచేసే దూడలు, ఎద్దులు అక్రమ రవానా ఎప్పటినుంచొ సాగు తుందని తెలిపారు. వాహనాల తనిఖీలొ పట్టుబడ్డాయన్నారు. ప్రతీరోజు ఆరాష్టం నుంచి హైద్రాబాద్ కుతర లిస్తున్నట్లు వెల్లడించారు. లక్షలాది రూపాయలు సోమ్మ చేసుకుంటున్నట్లు వెల్లడయింది. పట్టుబడిన వాల్లపై కేసునమోదు చేశారు. పశువులను భూపాలపెల్లిగోశాలకు పంపించినట్లు తెలసింది. వాహనాల తనిఖీలేకపోతె వాహనాలు వీల్లకు పట్టుబడేవి కాదనితెలుస్తుంది. వాహనాలను స్వాదినం చేసుకున్నట్లు తెలసింది




# మహిళలు ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



**ఏటురూనాగారం రూరల్, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూలర్ సెల్ ఎంపైర్మెంట్ ట్రె నింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా పాషా, కాకులమర్రి ప్రతీప్ రావు, సాయిబాబా గుడి చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, తాడూరి రఘు, వావిలాల ముత్తయ్య, ట్రైనింగ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రం లో అగ్నిమాపక వారోత్సవాలు..

*ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 16, ప్రభాత వార్త :*



అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఏటూరునాగారం గ్రామ ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి ఫైర్ సిబ్బంది వివరించారు. మహిళలతో గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాదాన్ని నివారించే పద్ధతులను ప్రజల చేత చేపించడమైనది. వంట గదిలో తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పాంప్లెంట్ లు వారికి అందచేశారు. అగ్ని ప్రమాదం, వివత్తులు సంభవించినపుడు సమాచారం అందించటకు టోల్ ఫ్రీ నం 101 మరియు అగ్నిమాపక కేంద్రం యొక్క ఫోన్ నంబర్ 8712685772 ను తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఫైర్ సిబ్బంది సత్తయ్య ఎస్ఆఫ్ఓ, రవికుమార్ ఎల్ఎఫ్, అనిల్ ఎల్ఎఫ్, భార్గవ్ ఎల్ఎఫ్, భార్గవ్ డిఓపి, రాజేందర్ హెచ్ జి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ మేనకోడలు పూజిత రాకేష్ ల వివాహ వివా మహోత్స వేడుకలు మంగళవారం గొర్రెకుంట గ్రీన్ మార్కెట్ సమీపంలో గల శ్రీ వైష్ణవి గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ మహోత్సవ వేడుకలకు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కుటుంబ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ్ హరి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుతోట రాజు, డివిజన్ అధ్యక్షులు కోమాకుల నాగరాజు, కర్నే వాసుదేవ్, సీనియర్ నాయకులు కోట సతీష్, చింతం రాజు తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నైని బొగ్గు గని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**స్కింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు**

**ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ**

**ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు**

**యావత్తు తెలంగాణకే గర్వకారణం**




*భూపాలపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్తీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్ఫూహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగు పరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి శుభాకాంక్షలు తెలియజేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు. ఒడిస్సా రాష్ట్రంలో నయిని బొగ్గు బ్లాక్ ను ప్రారంభించుటకు సహకరించిన కేంద్ర మంత్రులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సింగరేణి సంస్థ సిఎండి ఎన్ బలరాం ఇతర అధికారులకు కార్మిక నేత ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జన ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సింగరేణిలో నూతన ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ శ్రీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా నైనీ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ ఐక్యమత్యానికి మారుపేరు ఎన్‌సిసి

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*




క్రమశిక్షణ ఐక్యమత్యానికి మారుపేరు ఎన్‌సిసి అని విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావెద్ అన్నారు. బుధవారం ఎన్‌సిసి 10(టి) బెటాలియన్ వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన తమ పాఠశాల విద్యార్థులకు ఏ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఎన్‌సిసి అధికారి హవల్దార్ నిఖిల్, సంతోష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్‌సిసి వల్ల దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. 32మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇంచార్జి నాజియా, ఇక్బాల్, ప్రీస్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్‌సుల్తానా, పీఈటీలు రియాజుద్దీన్, రాజేష్, ఇంచార్జిలు హారిక, అరుణ, యాస్మిన్, కుమారస్వామిలతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో ఎంపిడివో డా.అరుందతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు బాలునాయక్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో కూలీలతో పనులు చేస్తూ అందుబాటులో ఉంటున్నామన్నారు. వెంటనే జీతాలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యక్షులు కవిత, కార్యదర్శి సుమలత, రవి, స్వప్న, ఐలయ్య, లక్ష్మినారాయణ, జయ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మరిపెడ ఎస్సై సతీష్

**-రోడ్డుప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి ఆర్థికచేయూత**

**-ఆపన్న హస్తాల కోసం ఎదురుచూపు**

*మరిపెడ,ఏప్రిల్16,ప్రభాతవార్త:*

రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం రోజు కూలికి వెళ్తేగాని పూటగడవని ఇల్లు. వారిద్దరూ వారికిద్దరు పిల్లలు. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైయ్యారు. కుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడువలేని దీనస్థితి నెలకొంది. ఇలాంటి విషాదకర సంఘటన



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్యతండాకు చెందిన ధరంసోత్ నవీన్ కుటుంబంలో చోటుచేసుకుంది. నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు కాని ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో మతిస్థిమితం సరిగా లేక బయటకు వెళ్లి పని చేయలేని దుస్థితి నెలకొంది. యజమాని ఇంటి వద్ద ఉండడంతో నవీన్ భార్య భర్త వద్ద ఉంటూ చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్‌కుమార్ నరేష్ దీనస్థితి చూసి చలించిపోయారు. నరేష్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గమనించి కుటుంబ సభ్యులు వారి ఆర్థిక పరిస్థితి తెలపడంతో తనవంతు సహాయంగా రూ.5వేలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, నరేష్ కొలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారనే ప్రచారం అవస్తవం

**అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

చౌక ధరల దుకాణాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ తెలిపారు. అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చౌక దుకాణాలు ద్వారా ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు



ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని అవి పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్రజలు ఆందోళన చెందోద్దని సూచించారు.

# వరంగల్ వార్త

## రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం:**

**జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య**

*భీమదేవరపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లోని జాతీయ రహదారి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం రోజున మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి రోడ్డుపై ఉన్న పనులలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి రోడ్డు ప్రక్కన ఉన్న ప్రదేశంలో స్థలాన్ని సిద్ధం చేసి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గత కొన్ని నెలలుగా రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న వాటిని దృష్టిలో పెట్టుకొని నాలుగు రోజుల్లో రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలు 150 ఏర్పాట్లు భాగంగా భీమదేవరపల్లి ఎలుకతుర్తి కమలాపూర్ మండలాల్లో 50 పరిధాన్య కేంద్రాలు ఏర్పాటు చేయగా మరో 100 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి పి ఆర్ ఓ సిఐ పులి రమేష్, ఎస్ఐ సాయిబాబు, తదితం అధికారులు పాల్గొన్నారు



## ఎల్కతుర్తి బస్టాండ్ సుందరీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్య

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ కూడలి పనులపై జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను అడిగి తెలుసుకుని పనులపై ఆరా తీశారు.జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం అని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య విలేకరులతో అన్నారు ఎల్కతుర్తి లోని జాతీయ రహదారి రోడ్డు పనులను సుధరికరణ పై ఆరా తిసి నిరక్ష ్యంగా ఉండకుండ్డ త్వర గా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి బస్టాండ్ లోపల ఉన్న ఇందిరా క్రాంతి తో నడుపుతున్న హోటల్లోనూ పరిశీలించి సంతృప్తి చెందారు



చుట్టుపక్కల ప్రదేశంలో చెట్లను తొలగించి నీటుగా ఏర్పాటు బ్రాంచ్ మేనేజర్ కు సూచించారు రోడ్డు ప్రక్కన ఉన్న ప్రదేశంలో ఆటోలు దుకాణ సముదాయాలను తొలగించి బస్టాండ్ ముందు నీట్ గా ఉండే విధంగా ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు. నేషనల్ హైవే రోడ్ లో ప్రమాదాలు సంభవిస్తున్న గ్రామంలో నివారించే మార్గాలను చూడాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు 50 కేంద్రాలను రన్ చేస్తున్నామని ఐకేపీ సొసైటీ ల ద్వారా భీమదేవరపల్లి ఎలుకతుర్తి కమలాపూర్ మండలాల్లో దాదాపు 50 పరిధాన్య కేంద్రాలను ఏర్పాటు చేయగా మరో 100 నుండి 120 వరకు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి పి ఆర్ ఓ ఎంపీడీవో ఇన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్ర సేన రెడ్డి గోలి రాజేశ్వర్ రావు రవిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు

## సారు చెప్పారు.. కేసు చేశారు....

**చెప్పింది చేయడమే పరమావాదిగా విధులు..**

**ఎఫ్ఐఆర్ కు ముందు ఎలాంటి విచారణ లేదు..**

**చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ చేసిన అధికారులు..**

**వరంగల్ డివిజన్ పరిధిలో పోలీసుల వింత పోకడ**

*వరంగల్ క్రైం ఎప్రిల్ 15 ప్రభాతవా*

ప్రజల సంక్షేమమే పరమావాదిగా విధులు నిర్వహించాల్సి న పోలీసులు తమ అధికారాలను తాకట్టు పెడుతున్నారు. ఏం చేయాలో ఏం చేయకూడదనే కనీస బాధ్యత మరిచి విధులు నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు, పై అధికారులు చెప్పింది తూచా తప్పకుండా పాటిస్తున్నారు. పవిత్రమైన బాధ్యత వదిలిపెట్టి అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారు. ఇప్పటికే అక్రమ కేసులు పెడుతున్నారని అపవాదు మూట కట్టుకున్న వరంగల్ పోలీసులు తాజాగా పదేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కొత్త వివాదానికి శ్రీకారం చుట్టారు.ఎప్పుడు వివాదమే.. వరంగల్ డివిజన్ పరిధిలో పోలీసుల వ్యవహారం ఎప్పుడు ఏదో ఒక రకంగా వివాదాస్పదంగా మారుతుంది. అక్రమ కేసులు అక్రమ అరెస్టులు అక్రమ సంపాదన అంటూ వివాదాల్లోకి ఇరుక్కుంటున్నారు. రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహించాల్సి న పోలీసులు రాజకీయ నాయకులకు పై అధికారులకు అంట కాగుతూ విధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. తప్పు ఏదైనా సంబంధం లేకుండా సారు చెప్పిందో సర్కారు చెప్పిందో పాటిస్తూ పాపాలు మూట కట్టుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. స్వపక్షం ప్రతిపక్షం తేడా లేకుండా అక్రమ కేసులు పెడుతున్నారని అధికార ప్రతిపక్ష పార్టీలు కోడైకూస్తున్నారు. అధికార దుర్వినియోగం ఎవరికి మంచిది కాదని బాధితులు సామాజిక వాదులు హితువు పలుకుతున్నారు.అక్రమ కేసులు ఎన్నో.. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షాలపై గిట్టని వ్యక్తులపై అక్రమ కేసులు సర్వసాధారణంగా మారాయని నగర ప్రజల్లో చర్చనీయాంసంగా మారింది. ఇటీవల వరంగల్ డివిజన్ పరిధిలో అధికార పార్టీ ఓ మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, ఓ సీనియర్ నాయకులు ఇలా అక్రమ కేసులు పాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వాపోతున్నారు. భూవివాదంలో కాంప్రమైజ్ కావాలని ఓ అధికారి బెదిరించగా మరో ఠానా పోలీస్ అధికారి హైకోర్టు కేసులో కాంప్రమైజ్ కావాలని హెచ్చరించిన సందర్భాలు లేక పోలేదు. ఓ మహిళపై అర్ధరాత్రి వరకు స్టేషన్లో ఉంచి కొట్టిన సందర్భం మైనర్ బాలిక వేధింపుల ఫిర్యాదులో నిరక్ష ్యం చేసిన సందర్భం వెలుగు చూసింది. పోలీసుల విధులు సరిగా నిర్వహించని కొందరు అధికారుల తీరు సారు చెప్పారని సర్కారు చెప్పారని ఇలాంటి కేసులకు పాల్పడడం పోలీసు శాఖ అప్రదిష్ట పాలవుతుందని సామాజికవేత్తలు ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి

## 27న బిఆర్ ఎస్ ప్రభంజనం ప్రతిఒక్క కార్యకర్త సభను సక్సెస్ చెయ్యాలి

**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్...**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

ఎల్కతుర్తి మండలములోని చింతలపల్లి లో ఈనెల 27 న జరగబోయే కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజి మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27న టిఆర్ఎస్ భారీ బహిరంగ సభ జరుగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అప్రమత్తంగా ఉండి చూసుకోవాలని అన్నారు 25 సంవత్సరాల భారీ బహిరంగ సభ ప్రభంజనంలా చరిత్రలో నిలిచిపో తుందని అన్నారు గులాబీ జాతరకు అపూర్వ ప్రజా స్పందన ఉంటుందని భారీగా తరలిరావాలని ప్రజలు, కార్యకర్తలు సభలో పాల్గొనలని అన్నారుగులాబీ పార్టీ పాతికేళ్ళ భారీ బహిరంగ సభకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని మాజి మంత్రీ రాథోడ్ అన్నారు.బుధవారం రోజున ఎల్కతుర్తి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.గులాబీ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, గులాబీ కార్యకర్తలు తరలిరానున్నట్లు వారు తెలిపారు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్సీలు తక్కల్లపల్లి రవీందర్ రావు ఏనుగు రాకేష్ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాజీ ఎంపీపీ సింగల్ బెండ అధ్యక్షులు తదితరులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు......



## కాంగ్రెస్ బలం పెరుగుతుందని బిజెపికి వణుకు

**తెలంగాణలోనే సన్నబియ్యం పంపిణీ నవోదయ ఏర్పాట్లు**

**బండికి ధన్యవాదాలు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం:**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**వరి కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలే నిర్వహణ: జిల్లా కలెక్టర్ ప్రావిన్య**

*భ్యీమదేవరపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలం పెరుగుతుందని బిజెపి అగ్ర నాయకులకు వణుకు పుడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని ఐకెపి ద్వారా నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాన్ని సంచార చేపల వాహనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ప్రారంభించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ మంత్రి చేతల మీదుగా లబ్ధిదారులకు అందజేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ మోడీ అంటే ఈడిఐటి అని కాంగ్రెస్ బలం పెరుగుతుందని సోనియా రాహుల్ గాంధీలపై ఐటి దాడులు చేస్తున్నారని అన్నారు. దేశంలో పేద ప్రజలకు ఎక్కడ పంపిణీ చేయని ఈ ఉగాదికి తెలంగాణలో ప్రతి బిడ్డ సన్న బియ్యం తినాలని పంపిణీ చేశామనిగుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు సన్న వడ్ల రకానికి 500 బోనస్ అందజేశామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు రుణమాఫీ లాంటి పథకాలను పూర్తి చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లను రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి రాజకీయ ప్రమేయం ఉండదని పారదర్శకంగా ఇల్లు ఎంపిక జరగాలని అధికారులకు సూచించారు. ఈనెల 28న మండలంలో రైతులకు భూభారతి అవగాహనకార్యక్రమం కల్పిస్తామని తెలిపారు. ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా లో జంక్షన్ గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నవోదయ పాఠశాల ఏర్పాటుకు కేంద్రమంత్రి ఎంపీ బండి సంజయ్ సహకరిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామంలో మంచినీటి సమస్య ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సమస్య పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా పరిధిలో 150 వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు 70 ఏర్పాటు చేయగా 30 వరకు మహిళా సంఘాలే నిర్వహిస్తున్నారని వరి కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల ద్వారానే నిర్వాహ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్ కమలాపూర్ మార్కెట్ చైర్మన్ డిఆర్డిఓ, ఎంపీడీవో వీరేశం ఏపీఓ దేవానంద్ తదితర మండల జిల్లా అధికారులు మహిళా సంఘ అధ్యక్షులు తదితరులుపాల్గొన్నారు





## జనగామ వార్త



# సమ్మెతో నిలిచిన రిజిస్ట్రేషన్లు

*జనగామ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*




డాక్యుమెంట్ రైటర్ల సమ్మెతో జనగామ జిల్లాకేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. బుధవారం స్లాట్‌బుకింగ్ విధానానికి వ్యతిరేకంగా జనగామ డాక్యుమెంట్ రైటర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెతో జనగామ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈసందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో డాక్యుమెంట్‌రైటర్లకు లైసెన్సులను పునరుద్దరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అదేవిధంగా స్లాట్‌బుకింగ్ విధానం రద్దుచేసి పూర్వ పద్ధతుల్లోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించేవిధంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి ప్రభుత్వంతోపాటు సబ్‌రిజిస్ట్రార్లు అందరు కూడా సహకరించాలని కోరారు. ప్రభుత్వం నూతన పద్ధతుల్లో స్లాట్‌బుకింగ్ ఏర్పాటు విధానంపట్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని, పరిమితం వరకే రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌లు అందుబాటులో ఉంచడంతో అందుకు మించిన రిజిస్ట్రేషన్‌లు చేయాల్సి వస్తే ప్రజలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉంటుందని, దీంతో ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలుగుతాయని, అదేవిధంగా ప్రభుత్వానికి కూడా ఆదాయపరంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని డాక్యుమెంట్ రైటర్ల అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ మంత్రులు ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దుచేయడమే కాకుండా డాక్యుమెంట్ రైటర్ల లైసెన్సులను పునరుద్ధరించి పూర్వ పద్ధతుల ద్వారా రిజిస్ట్రేషన్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అభివృద్ధి గురించి ఎర్రబెల్లికి చెప్పాల్సిన అవసరం లేదు

*పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గానికి గెలిచినప్పటి నుండి రూ.450 కోట్ల నిధులు తీసుకొచ్చానని, అనేక అభివృద్ధి పనులు నిర్మాణాల్లో ఉన్నాయన్నారు. పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేశామని, రాయపర్తి టౌన్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించామన్నారు. పెద్దవంగరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో ఉన్నాయని, సొంత భవనాలు కట్టించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇన్ని రోజులు ఏం డెవలప్ అయిందో మాజీ మంత్రి దయాకర్ రావుకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అభివృద్ధి చేసి చూపిస్తున్నామని, పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్‌లను పూర్తిచేసేలా కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయొద్దని, అభివృద్ధి ప్రధాన లక్ష్యం అన్నారు. రానున్న లోకల్ బాడి ఎలక్షన్‌లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆదరిస్తున్న పాలకుర్తి ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాననీ, సన్న బియ్యం అనేది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బారాసా చోట మోటా లీడర్లు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డిపిఓ

*తరిగొప్పుల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలంలోని అంకుషాపూర్ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారిణి నాగపూరి స్వరూప బుధవారం రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీకి సంబందించిన రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, ఇంటి పన్నుల రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణ, వందశాతం పన్ను వసూలు ఎస్టీవోలో జమ చేయడంపై కార్యదర్శి మహేందర్‌కి వివరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలు ఎప్పటికప్పుడు తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం అంగన్వాడి 3వ సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాత, శిశు సంరక్షణకై పలు సూచనలు చేశారు. పోషకాలు కల్గిన ఆహారం తీసుకుని ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని, పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక చొరవ చూపించాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎంపిఓ మాలతి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 19న రాష్ట్ర హైకోర్టు పరిపాలన జడ్జి అనిల్‌కుమార్ రాక

*జనగామ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

ఈనెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పరిపాలన జడ్జి జే.అనిల్ కుమార్ జిల్లాకు విచ్చేస్తున్నట్లు జనగామ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి డి.రవీంద్ర శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పరిపాలన జడ్జి అనిల్‌కుమార్ ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ డి.రవీంద్ర శర్మ తెలిపారు.అనంతరం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారని తెలియచేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన డీపీవో

*నర్మెట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*




మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప రాణి ఎంపీడీవో అరవింద్ చౌదరితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజల యొక్క దాహాన్ని తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బాటసారులు వినియోగించు కోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల యొక్క దహనాన్ని తీర్చాలని ఆమె తెలిపారు. వేసవికాలంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం చాలా మంచిదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నర్మెట పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, వంశీ, యాకూబ్, గణేష్, అనిల్, శ్రీకాంత్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

పాలకుర్తి మండలకేంద్రంలో ఎఫ్‌ఎసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అన్నదాతలకు తగిన మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మధ్యవర్తులు లేకుండా, పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవడం సంతోషకరమనీ,ఇది రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్న దన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నా మన్నారు. పాలకుర్తి ఎఎంసీ చైర్మన్ మంజుల, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఎఎంసీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ లు శ్రీనివాస్, యకస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, యకంతరావు, కృష్ణ మూర్తి, పులి గణేష్, ఆదినారాయణ, భాస్కర్, భార్గవ్ తదితరులు, పాల్గొన్నారు.



## ప్రభుత్వకొనుగోలు కేంద్రలలోనే మద్దతు ధర

*రఘునాథపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

ప్రభుత్వకొనుగోలు కేంద్రలలోనే మద్దతు ధర ధాన్యానికి వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్ అశ్వరావుపల్లి వెల్ది రఘునాథపల్లి ఐకేపి ఆద్వర్యంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మోసిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల మాటలు నమ్మి వడ్లను విక్రయించవద్దని, కొనుగోలు కేంద్రంలోని వడ్లను అమ్ముకొని ఏ గ్రేడ్ ధాన్యంకు 2320 సాధారణ ధాన్యంకు 2300, సన్నరకం ధాన్యంకు 500 రూపాయలు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాషుమియా, బంధ కుమార్, ఏపీఎం సారయ్యా, సిఏలు సంకెయ్ పుష్ప, సింగపురం పద్మ, రైతులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో అందించే పౌష్టి కాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్లు సూచించారు. రఘునాథపల్లి మండలంలోని జాఫర్‌గూడెం, వెల్ది అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యం ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పిల్లలు వయస్సు తగ్గట్టుగా ఎదుగతారని అన్నారు. ఈకార్యక్రమంలో వెల్ది గ్రామంలో అంగన్వాడీ టీచర్లు కె.రజిత, బి.లావణ్య, ఆర్.యాదలక్ష్మీ, జాఫర్ గూడెంలో జరిగిన కార్యక్రమంలో సెక్టర్ సూపర్ వైజర్ బి.సరస్వతి, అంగన్వాడీ టీచర్ రజిని, పంచాయితీ కార్యదర్శి కోటీశ్వర్. అంగన్వాడీ సూపర్ వైజర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా తిని మేకలు మృతి

*నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

మేత కోసం వెళ్లి అనుకోకుండా యూరియాను తిని 12 మేకలు మృతిచెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాదితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కాట్ల రాములు రోజు వారి పనుల్లో బాగంగా మేత కోసం తనకున్నటువంటి మేకలను సమీప పంట చేల్ల నుండి అడవి వైపు తీసుకెళుతుండగా వ్యవసాయ పనుల కోసం సిద్ధంగా ఉంచిన యూరియాను అనుకోకుండా మేకలు తినడంతో అక్కడికక్కడే మృతిచెందాయి. 12 మేకలు మృతిచెందడంతో బాదితుడు కట్ల రాములు కన్నీటి పర్యాంతమయ్యారు. వాటిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న తనను ప్రభుత్వం అన్ని విదాలుగా ఆదుకోవడంతో పాటు ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాధిగా తరలిరండి

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాధిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం వాల్‌పోస్టర్‌న్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అత్యధికంగా నిధులు తీసుకురావడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోయే విధంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్,



సంక్షేమ గురుకులాలు, కళాశాలలు, పాకాల ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాభీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాభి జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నాగిశెట్టి ప్రసాద్, ఎండి.పాషా, మండల శ్రీను, దేవోజు సదానందం, శివరాత్రి స్వామి, బండి ప్రవీణ్, పుల్లూరి స్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, పట్టణ ముఖ్య నాయకులు పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, చుక్కా అనిల్, మంద ప్రసాద్, అప్పాల సుదర్శన్, ద్దెల సాంబయ్య, రచ్చ రఘు, దొమ్మటి సంతోష్, రుద్రారపు పైడయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆర్‌టిసి బస్టాండ్‌కు త్రాగునీటి రిఫ్రిజిరేటర్‌ను బహూకరించిన డా.గోగుల

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*




వేసవికాలం దృష్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చాలనే సేవా దృక్పథంతో డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, రాణిరుద్రమదేవి తన మాతృమూర్తి గోగుల జయశ్రీ జ్ఞాపకార్ధం ఆర్టీసి బస్టాండ్‌లో నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్‌ను ఆర్టీసి డీఎం కే.ప్రసన్నలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఇట్టి వాటర్ రిఫ్రిజిరేటర్‌ను సద్వినియోగం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాణాప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*



డివిజన్ వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు వడగండ్ల వానకు పలు రకాల పంటలు దెబ్బతిన్నాయి. భారీ గులులకు వరి పంటతో పాటు అరటి, మొక్కజొన్న మిరప పంటలు నేలరాలాయి. ముఖ్యంగా మండలంలోని పర్శునాయక్‌తండా, నాగుర్లపల్లిలో సుమారు 200 ఎకరాల వరిపంట నేలకొరిగింది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఆరబోసిన మొక్కజొన్నకు భారీ వర్షానికి నీటిలో కలిసిపోయాయి. రైతులు తమ మొక్కజొన్న ధాన్యాన్ని కాపాడుకోవడానికి తార్పాలిన్ షీట్లు కప్పినప్పటికి భీబత్సంగా కురిసిన వర్షంతో పాటు వడగాల్పులకు పరదాలు లేచిపోయి మొక్కజొన్నలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అదేవిధంగా జీజీఆర్‌పల్లి, గురిజాల గ్రామాలలో అరటితోటలు నేలమట్టమయ్యాయి. కమ్మపల్లి, దాసరపల్లి, మాదన్నపేట గ్రామాలలో మిర్చికల్లాలు తడిచిపోగా పంటలు దెబ్బతిన్నాయి. అనేక గ్రామాలలో ప్రధాన రహదారుల వెంట చెట్లు పదుల సంఖ్యలో విరిగిపడ్డాయి. విద్యుత్ స్థంబాలు నేలకొరగడంతో విద్యుత్ అధికారులు పనులను పునరుద్ధరించారు. వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టాన్ని అంచనా వేసి తమను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

పట్టణంలోని రెడ్డిఫంక్షన్‌హాల్‌లో కామని జ్యోతి-రవీందర్ పెద్ద కూతురు వివాహానికి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ములకల వినోద సాంబయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ నాయకులు లక్కాసు రమేష్, బానాల శ్రీను, బీరం భరత్‌రెడ్డి, పెద్దపెల్లి శ్రీనివాస్, జన్ను మురళి, గోపు మహేందర్‌రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజపల్లె గ్రామ మత్స్యకార సొసైటి సభ్యత్వాలు త్వరగా పూర్తి చేయాలి

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*



రాజపల్లె గ్రామ మత్స్యకార సొసైటి సభ్యత్వాలు త్వరగా పూర్తి చేయాలని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మేపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ తెలంగాణ) నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ అద్యక్షతన డివిజన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ డివిజన్లో పలు గ్రామాల్లో ముదిరాజ్ మత్స్యకార సభ్యులైన పురుషులు, మహిళల సభ్యత్వాలు చాలా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నాయని జిల్లా అధికారులు వాటిని త్వరగా పరిష్కరించి ముదిరాజ్‌లకు న్యాయం చేయాలని ముఖ్యంగా యువత వీటిపై దృష్టి కేంద్రీకరించాలని సభ్యత్వాలలో ఏమైనా సమస్యలు తలెత్తుతే వాటిని నేరాగా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఇలాంటి సమస్యల కోసం మెపా ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, డివిజన్ గౌరవధ్యక్షులు పిట్టల కుమార్, డివిజన్‌నాయకులు కొప్పు అశోక్‌ముదిరాజ్, కొక్కు నరసింహస్వామి, వరవంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, ముదిరాజ్ రాజపల్లె గ్రామ సొసైటి అధ్యక్షులు సారుకొల్ల పెద్దమనిషి పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారక్కపేటలో చలివేంద్రం ప్రారంభం

*నల్లబెల్లి, ఏప్రిఇల్ 16, ప్రభాతవార్త*



మండలంలోని నారక్కపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సోషల్‌మీడియా ఇంచార్జి మాడుగుల అజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ మృతుని జ్ఞాపకార్ధంగా గ్రామంలోని చలివేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే అజయ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాదాకరమని పార్టీకి తీరని లోటని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజకొమురయ్య, రాయసాహెబ్, చంద్రమౌళి, లక్ష్మణ్, శివ, మనోజ్ గుణశేఖర్, హుస్సేన్, గణేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఉద్యానవనశాఖాధికారి

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*



మంగళవారం రాత్రి ఈదురుగాలులతో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను స్థానిక ఉద్యానవన అధికారి జ్యోతి పరిశీలించారు. ఈదురుగాలులతో అరటితోటలు, మొక్కజొన్న, వరి పంటలు ద్వంసం అయ్యాయి. మండలంలోని జిజీఆర్‌పల్లి, బాంజిపేట, మాదన్నపేట గ్రామాలలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటల పరిస్థితిని పరిశీలించిన అనంతరం నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

మండలంలోని గురిజాల గ్రామవాసి దాసరి కొమ్మాలు ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందగా గ్రామానికి చెందిన మిత్రులు ఒక బృందంగా ఏర్పడి ఆ కుటుంబానికి రూ.49 వేలు అందజేసి మానవత్వం చాటారు. ఫిబ్రవరి 15న కొమ్మాలు గుండెపోటుతో అకాల మరణం చెందగా గ్రామానికి చెందిన మర్థ రవీందర్‌గౌడ్ గొలనకొండ వేణుల సామాజికి మాద్యమాల ద్వారా ఆర్థిక సహాయం కోరగా రూ.49 వేలు అందజేసి స్పూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రంలో బండారి వెంకటేశ్వర్లు, ఎస్ఐ మర్ధ రవీందర్, గొలనకొండ వేణు, వీరబోయిన కృష్ణ, దక్కి శ్రీనివాస్, మర్ధ లక్ష్మణస్వామి, మర్ధఅనిల్, గుర్రం అచ్చయ్య, గొడిశాల శ్రీనివాస్, బండారి చందర్, బండారి చిన్న వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి సాంబశివుడు, మంచిక రాజు, పర్స మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఇండ్లు లేని నిరుపేదలకు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు విచారణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని జిల్లా రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రక్రియపై గృహ నిర్మాణ శాఖ, డిఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు కేటాయింపులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిరుపేదల లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని 145 గ్రామ పంచాయతీల పరిధిలో 33089 దరఖాస్తులు, మంథని నియోజకవర్గ పరిధిలోని 84 గ్రామ పంచాయతీల పరిధిలో 18634 మొత్తం 51723 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలకు లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన మార్గదర్శకలపై ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ వరకు ప్రాథమిక విచారణ పూర్తి చేయాలని అట్టి జాబితాను తిరిగి గెజిటెడ్ అధికారి ద్వారా సూపర్ చెక్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల విచారణ పూర్తి చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదన కలెక్టర్ అశోక్ కుమార్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రేషన్ కార్డులకు సంబంధించి కొత్త కార్డులు మరియు కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు కొరకు మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రేషన్ కార్డు లు విచారణ, ఆన్లైన్ నమోదు తదితర అంశాలపై తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన మరియు గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే విచారణ చేసి అర్హత మేరకు మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో వ ం వి ణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి దుష్ప్రచార ప్రచారం ప్రజలు నమ్మొద్దని ఆయన ప్రజలకు సూచించారు. అసత్య ప్రచారం చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించొద్దని తప్పుడు వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో కొందరు సామాజిక మాద్యాలలో ప్రచారం చేస్తే సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఈ నెల నుండి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కాగా ఇప్పటివరకు 88.21 శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. పంపిణీ తేదీ 15 వరకు ఉండగా దానిని 17వ తేదీ వరకు పెంచినట్లు తెలిపారు. ఇట్టి అవకాశమును జిల్లాలోని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెలవారిగా చౌకధరల దుఖానాల తనిఖీలు చేసి సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభం అవుతున్నందున మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిత్యం తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గొర్లవేడులో పిడుగుపాటు

## రెండు దుక్కి తెద్దులు అక్కడికక్కడే మృతి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో భారీ ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడింది దీంతో రెండు మూగజీవాలు బలయ్యాయి గ్రామానికి చెందిన కర్ణం ప్రభాకర్కు సంబంధించినటువంటి రెండు దుక్కిటేద్దులపై పిడుగు పడటంతో ఆ రెండు దుక్కిటెద్దులు అక్కడికక్కడే మృతి వతపడ్డాయి వాటి విలువ సుమారు 1,50,000 వరకు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తమకు ఆదుకోవాలంటూ ఆర్థిక చేయూతనివ్వాలంటూ బాధ్యత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు కాగా ఆ సమయంలో బయట ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తుల ద్వారా తెలిసింది మరోవైపు అకాల వర్షం మూలంగా గ్రామంలో పలు పంటలు సైతం తీవ్రంగా నష్టం వాటిల్లింది.

# భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి

గణపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై గురువారం నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని పెద్ద సంఖ్యలో రైతులు ప్రజలు హాజరుకావాలని గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆదేశాలతో ఉదయం10 గంటలకు మండల కేంద్రంలోని రైతువేధిక భవనంలో రైతులకు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురి అరెస్ట్

## 11కిలోల 210 గ్రాముల గంజాయి స్వాధీనం

## కేసు వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు

గణపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను గణపురం పోలీసులు పక్కా ప్రణాళికతో పట్టుకున్నట్లు భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు.. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం గంజాయి రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు డీఎస్పీ ఆదేశాలతో చిట్యాల సిఐ మల్లేశ్ పర్యవేక్షణలో ఎస్ఐ అశోక్.. తన సిబ్బందితో కలిసి రవినగర్ గ్రామ శివారులోని మంగలోని కుంట మత్తడి వద్ద మాటు వేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో గుర్రంపేటకు చెందిన ఆరెల్లి అఖిల్, చెల్పూర్ కు చెందిన ఆముదాల కార్తీక్, వరంగల్ జిల్లా వరికోల్ కు చెందిన ముస్కే రోహిత్ లు ఉండగా వారి వద్ద రూ.5,60, 500 (1 కేజీ 50,000) విలువ గల 11 కిలోల 210 గ్రాముల నిషేదింపబడిన ఎండు గంజాయి.. ఒక సంచిలో పట్టుకొని ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా అక్రమంగా ఒరిస్సా రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు తెచ్చి భూపాలపల్లి, గణపురం మండల పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సిఐ మల్లేశ్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, సిసిఎస్ ఎస్ఐ భాస్కర్ రావు, సిబ్బంది పీసీలు జే.శ్రీనివాస్, ఏ.అశోక్, పి.క్రాంతి, పి.నేతాజీ లను భూపాలపల్లి డిఎస్పి, సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చిట్యాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన కంచర్ల పెద్ద మల్లయ్య, నల్లబెల్లి మల్లక్క లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బుధవారం మృతుల కుటుంబాలను పరమాల్సించి ఓదార్చా రు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మాజీ ఎంపిటిసి యాదాండ్ల గట్టయ్య, నాయకులు మండ గోపి, బాలరాజు, శ్రీపతి రఘురాం, తొట్ల రవి, సంధాన్, సావటి రవి, చిలుపూ రి సాంబయ్య, యూత్ అధ్యక్షుడు గుండు నరేష్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షుడు అల్లం రవీందర్

చిట్యాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తి లో ఈనెల 27న జరిగే భారత రాష్ట్ర స మితి రజితోత్సవ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రాణాలను ఫ ణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అనంతరం పదేళ్లపాటు తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా సుస్థిరమైన పాలనను అందించినట్లు చెప్పారు. భారత రాష్ట్ర సమితి ఏర్పడి 25 ఏళ్లు పూర్తి చేస్తుందని, ఈ నేపథ్యంలో దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని పార్టీ శ్రేణులు, తెలంగాణ ప్రాంత ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కేటీకే వన్ ఇంక్లైన్ సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

కేటీకే వన్ ఇంక్లైన్లో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. కేటీకే 1 ఇంక్లైన్ లో ఫిట్ సెక్రటరీ ఎ. సదయ్య ఆధ్వర్యంలోగుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ మోటపలుకుల రమేష్ కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైన్స్ లో ఉన్న అనేక సమస్యలను వెంటనే యాజమాన్యం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి. శ్రీనివాస్, గురుజ పెల్లి సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రెటరీ బి. కొమరయ్య, జి. ఐలయ్య అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎండి హైమద్, ఆర్/డి షిఫ్ట్ ఇంచార్జ్ వసంత్, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.



# అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్16,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ నియోజకవర్గంలో అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. నియోజకవర్గంలో 2లక్షల లోపు రుణమాఫీ కాని జాబితాను అధికారుల నుండి సేకరించి బుధవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెక్నికల్ సమస్యల వల్ల నియోజకవర్గంలో సుమారుగా 10వేల మందికి 2లక్షల లోపు రుణమాఫీ కాలేదన్నారు. స్పందించిన రఘునందన్‌రావు ఈ నెల 21న బ్యాంకర్ల సమావేశంలో మహబూ బాబాద్ నియోజకవర్గానికి సంబందించిన రైతుల సమస్యను బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే రైతులకు రుణమాఫీ అయ్యేలా చూస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.

## నేడే ఎస్టీ వర్గీకరణకై తుడుందెబ్బ బహిరంగ సభ

*బయ్యారం,ఏప్రిల్16,ప్రభాతవార్త:*



తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు ఆదివాసి బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారన్నారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి ముఖ్యనాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, పొదెం వీరయ్య, గుమ్మడి నర్సయ్య, మందకృష్ణ మాదిగ తదితర ఆదివాసి ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. బయ్యారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు బొల్లి మన్సూర్, జిల్లా ప్రచార కార్యదర్శి వజ్జ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో నిలిచిన నీరు

**-దగ్గరుండి మరామత్తు పనులు చేయించిన**

**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్16,ప్రభాతవార్త:*
జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో నీరు నిలిచింది. దీంతో రైతులు ఇబ్బందులు పడొద్దనే సదుద్దేశ్యంతో మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ దగ్గరుండి నిల్వ ఉన్న నీరు బయటకు వెళ్లడానికి మరామత్తు పనులు చేయించారు. అదేవిధంగా ఆరోజు రాత్రి వర్షం వచ్చే సూచనలు కనిపించడంతో రైతుల సరకులు తడువకుండా ముందస్తుగా టార్పలిన్‌లు అందజేశారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలసి మార్కెట్ మొత్తం కలియతిరిగి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో గతంలో మార్కెట్ చైర్మన్‌లు ఎవరు కూడా దగ్గరుండి బాధ్యతగా పనులు చేయించలేదని మార్కెట్ సేవల పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ వెంట సూపర్‌వైజర్ రమేష్ సిబ్బంది ఉన్నారు.



## చికిత్స పొందుతున్న పలువురికి మాజీమంత్రి పరామర్శ

*కురవి,ఏప్రిల్16,ప్రభాతవార్త:*



మండల ంలోని గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన కారం వినోద్ ఇటీవల ప్రమాధానికి గురై మహబూ బాబాద్ జిల్లాకేంద్రంలోని ధరణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ వారిని పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన కారం సారమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యం వెంకన్నగౌడ్ తండ్రి ముత్యం బిక్షం అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. ఎవరు కూడా అధైర్యపడొద్దని ధైర్యంగా ఉండాలన్నారు. ఆమె వెంట మన్యు ప్యాట్నీ, బోడ శ్రీనునాయక్, అల్లూరి కిషోర్‌వర్మ, భద్రు, బస్వ శ్రీను, పెద్ది సైదులు ఉన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

*గార్ల, ఏప్రిల్16 ప్రభాతవార్త:*



విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతు క్రమశిక్షణతో మెదులుతు చదువుపై దృష్టిసారించి సమాజం గర్వించే విధంగా ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. నాగూర్ కోరారు. బుధవారం కళాశాలలో యాంటిడ్రబ్స్ అవేర్నెస్ డెబిట్ టాపిక్, పనిష్మెంట్ వర్‌సెస్ రీహబిలిటేషన్ కార్యక్రమాన్ని ఆయన అద్యక్షతన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సేవించడం వలన ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోతారన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన, ప్రోత్సహించినా, కొన్నవారికి చట్టరిత్య జీవితఖైదు శిక్షలు ఉంటాయని గమనించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు డాక్టర్. ఎం. రామ్మోహన్‌రావు, డాక్టర్ డి. చార్లీ, బి. పున్నమిచందర్, ఏ.రాజేష్, డాక్టర్ జి. సుందరయ్య, డాక్టర్ కె. శ్రీనివాస్, ఎం. వీరన్న, విద్యార్థులు, తదితరులున్నారు.

## రహదారిపై విరిగిపడ్డ చెట్టును తొలగించిన పోలీసులు

*గార్ల, ఏప్రిల్16 ప్రభాతవార్త:*
మంగళవారం రాత్రి విపరీతంగా వీచిన గాలిదుమారానికి రిరిగిపడిన చెట్టును ఎస్సై షేక్‌రియాజ్‌పాష ఆద్వర్యంలో తొలగించి రహదారిపై వాహనదారుల రాకపోకలకు సులభతరం చేశారు. అనుకోకుండా విపరీతంగా వీచిన గాలిదుమారానికి డోర్నకల్ వెళ్ళే రహదారి మార్గంలో చెట్టువిరిగి రోడ్డుపై పడిపోయింది. ఈవిషయాన్ని తెలుసుకున్న ఎస్సై ఆదేశాల మేరకు పోలీస్‌లు విరిగిపడిపోయిన చెట్టును తొలగించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది తొలగిపోవడంతో రాకపోకలు సజావుగా సాగాయి. రోడ్డుపై విరిగిపడిపోయిన చెట్టు తొలగించడం పట్ల పలువురు వాహనదారులు పోలీస్‌సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ శ్యాం, పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, సునీల్‌రెడ్డి, రాము తదితరులున్నారు.

**మహబూబాబాద్ వార్త**



## రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో సమీక్ష సమావేశం

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్16,ప్రభాతవార్త:*
జిల్లాలోని రెడ్యాల బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి దేశిరాంనాయక్ పాఠశాల హెచ్.ఎం సక్రు అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26సంవత్సరంలో విద్యావ్యవస్థ, వసతిగృహ విదివిదానాలు, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా పాఠశాలకు ఉన్న మైనర్ రిపేర్‌లో వేసవి సెలవుల్లో పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరానికి అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఎటిడివో, డిప్యూటి ఈవో, ఎజిసిడివో, అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు, హెచ్.ఎంలు పాల్గొన్నారు.

## రక్తనమూనాలను పరీక్షలు చేయాలి

**-డియంహెచ్‌వో రవిరాథోడ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన రక్తనమూనాలకు త్వరితగతిన పరీక్షలు చేసి రిపోర్టులను పంపించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ క్షయవ్యాదికి సంబందించిన సిబినాట్ పరీక్షలు, ట్రూనాట్ పరీక్షలు జరుగుతున్నాయని అధికారులు అవగాహన కల్పించాలన్నారు. పాలియేటివ్ కేర్‌లో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చిన కేసులను ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గ్రామాల్లో కూడా పాలియేటివ్ కేర్ సేవలు అందించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ జ్యోతిరెడ్డి, మేనేజర్ అనురాధ, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాంపురం పాఠశాలలో వీడ్కోలు సమావేశం

*మరిపెడ,ఏప్రిల్16,ప్రభాతవార్త:*
మండలకేంద్రంలోని సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు గుగులోతు అర్జున్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. క్రమశిక్షణతో, అకుంటిత దీక్షతో, పట్టుదలతో విద్యనభ్యసించి భావిభారత పౌరులుగా భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు గుగులోతు మంగిలాల్, లింగాల మహేష్‌గౌడ్, కవిత, వెంకటేశ్వరరావు, సందీప్‌కుమార్, ఆదిలక్ష్మి, సారిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

తొర్రూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెర్లపాల్లెం గ్రామంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని,విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పాల్గొని వాటర్ ప్లాంట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు తాగడానికి మినరల్ వాటర్ ప్లాంట్‌ను కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుపుతూ త్రాగు నీటిని విద్యార్తిని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ పాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షుడు నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అపార నష్టం

నర్సింహుల పేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



రాత్రి ఒక్కసారిగా వీచిన గాలులు కురిసిన అకాల వర్షంతో మండలంలోని రైతులు సాగుచేసిన వరి మొక్కజొన్న మామిడి తోటలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది ఒక్కసారిగా వీచిన గాళ్లు కురిసిన అకాల వర్షంతో మండలంలోని మొక్కజొన్న వరి వీచిన గాలులతో మామిడి కాయలు నేలమట్టమై రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లింది దీంతోపాటు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల పోసిన వరికుప్పల్లో నీరు చేరి తీవ్రమైన నష్టం వాటిల్లినని రైతులు వాపోతున్నారు ప్రభుత్వం అందిస్తూ పెట్టుకొని వంట నష్టపోయిన మామిడి వరి మొక్కజొన్న పంటల నష్ట వివరాలను సేకరించి రైతును ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చెన్నారావు పేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అకాల వర్షానికి నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతంగాన్ని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో అకాల వర్షానికి నేలమట్టమైన వరిని తడిసిన మొక్కజొన్నలను సీపిఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధూకర్ పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించడంలో విఫలమైందన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు తక్షణమే సరైన సర్వే నిర్వహించి నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల అమరేందర్‌రెడ్డి, కుక్కల రాజు, రైతులు ఎండి బాషమియా, లంకపల్లి రాజాలు, రాములు, దొనకొండ భూపాల్‌రెడ్డి, పప్పు శ్రీపాల్, కుక్కల రాజు, అందె వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లీడ్ కార్యక్రమం ప్రారంభం

### -విద్యార్థులకు అవగాహన కల్పించిన చైర్మన్ రవి

నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవిద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఆదర్శవాణి విద్యసంస్థల చైర్మన్ నానగబోయిన రవి ఘనంగా లీడ్ కార్యక్రమాన్ని బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధతో కష్టపడి ఇష్టంతో చదువుకోవడంతో పాటు సమాజం పట్ల అవగాహన కలిగి క్రీడా రంగాల్లో సైతం రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు కాలానికి అనుగుణంగా విద్యను బోధించేందుకు ఈ లీడ్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు కేవలం పుస్తకాలలోని విషయాలే కాక కనులకు కట్టినట్లుగా విజువల్స్ రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించడంలో లీడ్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు విద్యాబోధన ఆడియో, వీడియో ద్వారా సులభతరం అవుతుందని సైన్స్‌పై ప్రత్యేక అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులకు చిన్న తరగతి నుండే ఐఐటి నిట్ ఫౌండేషన్ అనేది మోరల్‌గా ప్రారంభమై మేధో సంపత్తిని పెంచుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి లీడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో డైరెక్టర్ కవిత, బిక్షపతి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో గాలివాన బీభత్సం

### -నేలకొరిగిన వరిపంట

### -విరిగిన విద్యుత్ స్థంబాలు

### -రోడ్లపై కూలిన చెట్లు

చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలో గాలివాన బీభత్సాన్ని సృష్టించింది. మంగళవారం రాత్రి సుమారు 10గంటల సమయంలో ఓ మోస్తారు సుడిగాలితో మొదలై ప్రకృతి పడగవిప్పింది. పెను గాలులతో తుఫాను కురిసింది. రాత్రంతా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంతో జనం బిక్కుబిక్కుమన్నారు.

**-దెబ్బతిన్న వరిపంటలు :** కాగా గాలివాన బీభత్సానికి వరి పంటలకు తీవ్ర నష్టం



వాటిల్లింది. మండలంలో ఖరీఫ్‌లో వరిపంటలు ఎక్కువగా సాగాయి. మరో పక్షం రోజుల్లో చేతికందిన తరుణంలో పెనుగాలులకు వరి పంటలు నేలకొరిగాయి. దీంతో ఆరుగాలం పండించిన వరిపంట ఇలా దెబ్బతినడంతో తలలు పట్టుకున్నారు. అలాగే మండలంలోని మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిని కాయలన్ని నేలరాలాయి.

**-విరిగిన స్థంబాలు కూలిన చెట్లు :** ఈ పెనుగాలులకు మండలంలోని రహదారులు అస్తవ్యస్థంగా మారాయి. చెట్లన్ని విరిగి రోడ్లపై కూలిపోయాయి. అలాగే విద్యుత్ స్థంబాలన్ని దెబ్బతినడంతో సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. రాత్రి నుండి బుదవారం మధ్యాహ్నం వరకు గ్రామాల్లో సరఫరా నిలిచిపోయింది.

**-కూలిన ఇండ్లు :** కాగా మండలంలో గాలివాన బీభత్సానికి ఇండ్లకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. గ్రామాల్లో రేకులు, పూరిగుడిసెలు పూర్తిగా దెబ్బతినగా మరికొన్ని ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కాగా ప్రభుత్వం స్పందించి బాధితులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## నల్లబెల్లం,పటిక పట్టివేత : ఎస్సై రమేష్‌బాబు

### 4గురిపై కేసు నమోదు

నెల్లికుదురు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలంలోని రామకృష్ణ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండలంలోని రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో తమకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు అటుగా వస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో నాటు సారాయి తయారికోసం ఉపయోగించే 48భస్తాల నల్లబెల్లం, 2భస్తాల పటిక ఉన్నట్లుగా నిర్ధారించామని, వీటి విలువ రూ. 2లక్షల 50వేలు ఉంటుందని, ఈ క్రమంలో వాహనాన్ని స్వాధీనం చేసుకుని విచారించగా బీదర్ నుండి మహబాద్ చుట్టుపక్కల తండాల్లో నాటు సారాయి తయారి కోసం నల్లబెల్లం, పటికను అక్రమంగా తరలిస్తున్నారని వీరిలో 1) కేసముద్రం గాంధీపురం తండాకు చెందిన బదవత్ సురేష్ తండ్రి బొజ్య 2) వేమునూరు రాయకుంట తండాకు చెందిన భూక్య చంద్రు తండ్రి రాములు 3) కోమటిపల్లికి చెందిన సపవటు సంతోష్ తండ్రి రంజి 4) కురివి మండలం జగ్యతండాకు చెందిన కేలోతు హరిసింగ్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కుక్క దాడిలో వ్యక్తికి గాయాలు

చిన్నగూడూరు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త

చిన్నగూడూరు మండలంకేంద్రంలోని దాశరథి గ్రంథాలయ పరిసర ప్రాంతంలో చిన్నగూడూరుకు చెందిన దేశగాని వెంకన్న ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న వీదికుక్క ఒక్కసారిగా వ్యక్తిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైయ్యాడు. వెంటనే ఇంటి వద్ద ప్రథమ చికిత్స చేసుకొని స్థానిక ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. చిన్నగూడూరులో వీదికుక్కల ప్రాబల్యం ఎక్కువ అవడంతో చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు వీధుల్లోకి వెళ్లాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారు. సంబందిత అధికారులు చొరవ తీసుకొని వీదికుక్కలను నివారించాలని కోరుతున్నారు.

## రుణమాఫీలో టెక్నికల్ సమస్యకు పరిష్కారం చూపండి : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

నెల్లికుదురు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మహబాద్ నియోజకవర్గంలోని రైతులు కొంతమందికి బ్యాంక్‌ల్లో టెక్నికల్ సమస్యలతో రూ. 2లక్షలలోపు రుణమాఫీ కాకుండా ఉన్నారని, వారికి సంబందించిన తాము తయారు చేసిన జాబితాను సచివాలయంలో అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందనరావుకు ఎమ్మెల్యే డా. మురళినాయక్ అందచేసి పరిష్కారం చూపాలని కోరినట్లు స్దానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....నియోజకవర్గంలో వివిద కారణాలతో వివిధ బ్యాంక్‌లో రైతులకు పలు సాంకేతిక కారణాల వలన రుణమాఫీ కాకుండా ఉన్న రైతులు దాదాపు 10వేల మంది రూ. 2లక్షలలోపు ఉన్న రైతులు ఉన్నారని, ఈ నెల 21న బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ క్రమంలో రుణమాఫీ కాని రైతులందరికి మాఫీ కాబోతుందని రైతులకు ఏలాంటి అపోహాలు పడొద్దని, రైతుల సంక్షేమం కొసమే ప్రజాప్రభత్వం పనిచేస్తుందన్నారు.



## ఫిర్యాదులపై డీఎల్‌పీఓ విచారణ

*గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గూడూరులో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారంటూ వచ్చిన ఆరోపణలపై మహబూబాబాద్ డీఎల్‌పిఓ కనకదుర్గ బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. మండలంలోని ఏపూరుకు చెందిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుడు బానోతు చందు ఆరు



మాసాల క్రితం జిల్లా పంచాయతీ అధికారికి అందజేసిన ఫిర్యాదుల మేరకు డీఎల్‌పిఓ ఈ విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడు పేర్కొన్న విషయాలకు అనుగుణ ంగా వాటికి సంబంధించి స్థానికులు పలువురు గిరిజన, గిరిజనేతరులకు మూడు రోజుల క్రితం విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసారు. ఈ క్రమంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్‌పిఓ ముందు నోటీసులు అందుకున్నవారితో పాటు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, వాంకుడోతు కొమ్మాలు హాజరయ్యారు. రెండు మాసాల క్రితం కూడా స్థానిక ఎంపిఓ ఈ ఫిర్యాదులపై విచారణ చేపట్టగా తమ వాంగ్మూలాలను అప్పుడే అందజేసామని విచారణకు హాజరైన స్థానికులు డీఎల్‌పిఓకు తెలిపారు. ఈ సందర్భంగా మళ్లీ సామూహికంగా తమ సమాధానాలను డీఎల్‌పిఓకు అందజేసారు. ఈ విచారణకు హాజరైన ఫిర్యాదుదారుడు చందు నుండి కూడా డీఎల్‌పిఓ వాంగ్మూలం సేకరించారు. తమ విచారణ నివేదికను డిపిఓకు అందజేస్తామని డీఎల్‌పిఓ వారికి తెలిపారు. ఈ విచారణలో డీఎల్‌పిఓతో పాటు ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్‌తో పాటు గతంలో ఇక్కడ కార్యదర్శులుగా విధులు నిర్వహించిన దివాకర్, భీమానాయక్‌లు కూడా ఉన్నారు.

## గాలిదుమారం-వడగళ్ల వాన

### కూలిన చెట్లు..పడిపోయిన వరి

*గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో వారం రోజులుగా గాలిదుమారాలు, వడగళ్ల వర్షాలు సంభవిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూడా మండలంలో సంభవించిన గాలివాన భీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో ఒక్కసారిగా బలంగా వీచిన గాలులతో పాటు పలు చోట్ల వడగళ్ల వాన కూడా కురిసింది. ఈ ధాటికి కొన్ని చోట్ల చెట్లు విరిగి పడగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఇళ్ల పైకప్పులుగా ఉన్న రేకులు గాలికి లేచిపోయాయి. మామిడి తోటల్లో మామిడికాయలు నేలరాలాయి. పలు గ్రామాల్లో ఈనిన వరి పంట గాలులకు నేలకొరిగింది. కొన్నిచోట్ల మక్కజొన్న పంట కూడా పడిపోగా ఆరబోసిన మక్కలు కూడా తడిసిపోయాయి. ఈ పరిణామాలతో రైతులు హతాశయులయ్యారు. పంట చేతికందే సమయంలో ఈ అకాల వర్షం, గాలిదుమారాలతో పంట నష్టపోతున్న పరిస్థితిపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం సాగునీరందక పంటలు ఎండిపోగా ఈ సంవత్సరం అకాల వర్షాలు, గాలిదుమారాలకు పంట నష్టపోవాల్సి వచ్చిందని వాపోయారు. ఇదిలా ఉండగా రైతులందించిన సమాచారం మేరకు స్థానిక వ్యవసాయాధికారులు క్షేత్ర పరిశీలన చేపట్టారు. తమ దృష్టికి వచ్చినంతవరకు మండల వ్యాప్తంగా మొత్తం 75 ఎకరాల్లో వరిపంట గాలికి పడిపోయినట్లు గుర్తించామని ఎఓ అబ్దుల్‌మాలిక్ తెలిపారు. ఇదిలా ఉండగా గాలిదుమారానికి దామరవంచ నుండి ఎన్‌హెచ్‌కు వెళ్లే మార్గంలో పెద్ద చెట్టు ఒకటి కూలి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో దామరవంచ, చక్కతండా పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టును తొలిగించి రాకపోకలు క్లియర్ చేసారు. అదేవిధంగా స్థానిక శివాలయం ముందు కూడా ఒక చెట్టు గాలికి కూలిపోగా వెంటనే దానిని తొలిగించారు.





## పాఠశాలల్లో వసతులపై పునఃపరిశీలన

### కొనసాగుతున్న థర్డ్‌పార్టీ సర్వే

*గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, టాయిలెట్ల సౌకర్యాలకు సంబంధించి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అందజేస్తున్న నివేదికల్లో ఉన్న వాస్తవమెంత అన్నదానిపై క్లారిటీ కోసం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన థర్డ్‌పార్టీ సర్వే గూడూరు మండలంలో కూడా కొనసాగుతోంది. హెచ్‌ఎంలు అందజేసిన నివేదికల ఆధారంగా మరోమారు వాటిని క్రాస్‌చెక్ చేసే దిశగా ఈ సర్వే కొనసాగుతోంది. గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలు మినహా మండల, జిల్లా పరిషత్‌ల పరిధిలోని పాఠశాలలతో పాటు వివిధ యాజమాన్యాల కింద నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో



కూడా ఈ నివేదికల పునఃపరిశీలన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ప్రతి విద్యాసంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ఆయా పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు తమ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, టాయిలెట్ల సౌకర్యాలు అందుబాటులో ఉన్న వివరాలతో కూడిన నివేదికలను సంబంధిత ఎమ్మార్సీలకు అందజేస్తారు. కాగా ఈ నివేదికల్లో ఏ మేరకు వాస్తవాలు ఉన్నాయనేదానిమీద విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించిన క్రమంలో పునఃపరిశీలన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వపరంగా ఏయేటికాయేడు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధుల కేటాయింపులు జరుగుతున్నా మంచినీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు అందుబాటులో లేవన్న సమాచారమే ఎక్కువగా పాఠశాలల నుండి వస్తున్నట్లు గమనించిన ఉన్నతాధికారులు ప్రత్యక్ష పరిశీలన ద్వారా వాటిని క్రాస్‌చెక్ చేసుకునే క్రమంలో ఈ విద్యాసంవత్సరంలో థర్డ్‌పార్టీ సర్వేకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగా బిఇడి చేస్తున్న విద్యార్థులను ఈ ప్రత్యక్ష పరిశీలనకు ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలో ఉన్న 56 పాఠశాలలకు గాను నలుగురు బిఇడి విద్యార్థులు వేరువేరుగా ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. సర్వే సమయంలో బిఇడి విద్యార్థులతో పాటు సంబంధిత సిఆర్‌పిలు కూడా ఉంటారని, ఈనెల 21 వరకు ఈ సర్వే పూర్తవుతుందని, ఈ వివరాలను ఎమ్మార్సీ ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంచినీరు, టాయిలెట్ల సౌకర్యాల అందుబాటు వివరాలతో పాటు ఆయా పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, పని చేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్యకు సంబంధించిన వివరాలను కూడా ఈ నివేదికల్లో పొందుపరుస్తారని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

*గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం జిఓ విడుదల చేయడాన్ని హర్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగతో పాటు మేడి పాపయ్యమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బోడ ఎల్లయ్య, మండల యూత్, టౌన్ అధ్యక్షులు చప్పట్ల రాము, బోడ రవివర్మలతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు వాంకుడోతు కొమ్మాలు, చిట్లె వెంకటేశ్వర్లు, బీరం శ్రీపాల్‌రెడ్డి, పలువురు ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.






## తునికాకు కట్ట ధర రూ. 3.31 పైసలుగా నిర్ణయించారు

*కొత్తగూడ ఏప్రిల్ 16 ప్రభాతవా*

తునికాకు ధర పోరాట కమిటీ బుర్క యాదగిరి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో తునికాకు కాంట్రాక్టర్ లతో చర్చలు జరిగాయ ని తునికాకు కట్ట ధర రూ. 3.31 పైసలు గా నిర్ణయించడం జరిగిందని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్క యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 50 ఆకుల తునికాకు కట్టకు రూ. 03.01 పైసా



ఉండగా ఈ ఏడాది (2025) ప్రభుత్వం ఇదే 50 ఆకుల తునికాకు కట్టకు 03.రూ 30 పైసలుగా నిర్ణయించారని,ఈ రోజు తునికాకు కాంట్రాక్టర్ లతో తునికాకు ధరల పోరాట కమిటీ జరిపిన చర్చలలో కూలీలకు 50 ఆకుల కట్టకు రూ 03.31 పైసలు చెల్లించుటకు ఒప్పందం జరిగిందన్నారు.గతం లో హ్యాండ్లింగ్ చార్జీలు 1000 కట్టకు రూ 332.75 పైసలు ఉండగా ఈ ఏడాది 10 శాతం పెంచి రూ 366.02 పైసలు గ నిర్ణ హించడం జరిగిందన్నారు.ఇట్టి ధరలు గంగారం, కొత్తగూడ, గూడూరు మండలాల లోని తునికాకు యూనిట్లకు వర్తిస్తుంది.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్క యాదగిరి ,తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, కా. పుల్లన్న, శ్రీశైలం, దేవులపల్లి మంగన్న, శంకర్, బుర్క బుచ్చి రాములు, యాదగిరి యుగేందర్, కాంట్రాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరుకాని వ్యక్తుల అరెస్టు

*గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

నాలుగేళ్ల క్రితం నాటి ఒక కేసుకు సంబంధించి కోర్టుకు హాజరుకాని వ్యక్తులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని గుండెంగ గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన ఒక సంఘటనపై నమోదైన కేసులో ఐదుగురు నిందితులు కోర్టుకు హాజరు కాకపోవడంతో కోర్టు సమన్లు జారీ కాగా వారిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.

## నేడు కేయూలో యానువల్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్‌గాల 2025

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల యానువల్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ గాలా-2025" విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఏప్రిల్ 17 వ తేదీ (గురువారం) ఉదయం 10.30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిధిగా, గౌరవ అతిధులు గా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ప్రముఖ గాయకుడూ మిట్టపల్లి సురేందర్, ఇండియన్ కబడ్డీ టీం పూర్వపు హెడ్ కోచ్ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అతిధులు గా పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎస్. సుదర్శన్, డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎం. నవీన్, కే. అనితారెడ్డి, డాక్టర్ చిర్రా రాజు, బాలు చౌహాన్, పి. సుధాకర్ తో పాటు క్యాంపస్ కళాశాల విభాగాల అధిపతులు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి క్యాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మమత కో కన్వీనర్ గా వ్యవహరిస్తారని అయన తెలిపారు, ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని అయన తెలిపారు.

# భూ భారతిపై మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

**షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల నిర్వహణకు విస్తృత ప్రచారం చేపట్టాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లతో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహణకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ నూతన చట్టంపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూ భారతి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయతను అందచేయాలని ఆదేశించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. భూ భారతి చట్టంపై ప్రజల యొక్క స్పందన సేకరించాలని అన్నారు. అవగాహన సదస్సులలో నూతన చట్టం ఏ విదంగా అమలు జరుగుతుంది, చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా



నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహణపై మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ... రైతుల చుట్టం అనే నాలుగు పేజీలతో కూడిన పుస్తకాన్ని తహసీల్దార్లకు అందచేశారు. అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సిబ్బందికి ఘన సన్మానం

*నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువకిషోర్ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తుదారులు మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోగా వారికి అవసరమయ్యే ఆదాయ, కుల నివాస దృవీకరణ పత్రాలను ఎలాంటి ఆలస్యం చేయకుండా త్వరితగతిన పత్రాలు అందించిన రెవిన్యూ సిబ్బందికి దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ బట్టు సాంబయ్య మాట్లాడుతూ గత 10 రోజుల నుండి నిర్విరామంగా తహసీల్దార్ ముప్పుకృష్ణతో పాటు, సిబ్బంది దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు జాప్యం జరగకుండా తక్షణమే ఆదాయ నివాస, కుల దృవీకరణ పత్రాలను రికార్డు స్థాయిలో అందించడం అభినందనీయమన్నారు. అనంతరం సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.




# నాటు సారా తయారు చేస్తే పీడి యాక్టు

**ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి**

*నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*



అక్రమంగా నాటు సారా తయారు చేసిన విక్రయించినా ఎంతటి వారిపై అయినా ఉన్నతాధికారుల ఆదేశానుసారం పీడీ యాక్టు నమోదు చేస్తామని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బుదవారం విశ్వసనీయ సమాచారం మేరకు నందిగామ రేలకుంట జంట గ్రామాల్లో ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ అర్బన్ ట్రాక్స్‌ఫోర్సు సిబ్బంది కలిసి నాటు సారా తయారి కేంద్రాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 800 లీటర్ల చెక్కర పానకం ద్వంసం చేయడంతో పాటు 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్ని కేసులు పెట్టిన కొంత మంది కావాలనే కుటీర పరిశ్రమగా అక్రమంగా నాటుసారా తయారు చేయడం లాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశానుసారం పీడీ యాక్టు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో వరంగల్ ఎన్ఫోర్సుమెంట్ ఎస్ఐ శిరీష, టాస్కఫోర్సు సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహిళా కూలి మృతిపట్ల సర్వేనిర్వహించిన అధికారులు

*గార్ల, ఏప్రిల్16 ప్రభాతవార్త:*

మిర్చిచేనులో కూలీపనులకు వెళ్ళి వడదెబ్బ తగిలి అస్వస్థకు గురై మహిళామృతి పట్ల జిల్లా వైద్యఆరోగ్యశాఖ స్పందించింది. నిత్యం కూలీపనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న జీవంచిపల్లికి చెందిన బాదంపూడి సుశీల(57) మంగళవారం మిర్చిచేనులో మిర్చితెంపటానికి వెళ్ళి అస్వస్థకు గురై మృతి చెందిన విషయం విదితమే. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, రెవిన్యూ, పోలీస్ అధికారులతో కలిసి జీవంచిపల్లి గ్రామంలోని మృతురాలి సొంత ఇంటిని సందర్శించి సర్వేనిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతు మహిళా కుటుంబ సభ్యుల వివరాలను, మృతికి పట్ల గల కారణాలను కుటుంబ సభ్యులను, చుట్టుప్రక్కల కుటుంబాల నుండి వివరాలను సేకరించడం జరిగిందని, సేకరించిన నివేధికను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ ఆర్ఐ స్వప్న, పోలీస్‌హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, వైద్యసిబ్బంది ఇస్మాయిల్‌బేగ్, ఆశావర్కర్, తదితరులున్నారు.

# జిల్లాకేంద్రంలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

*జనగామ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

ఇటీవల విజయా స్కానింగ్, దయాగ్నొస్టిక్ సెంటర్ పై వచ్చిన ఆరోపణలు, కమిటీ విచారణ, నివేదికపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.మల్లిఖార్జున్ రావు విజయా స్కానింగ్, దయాగ్నొస్టిక్ సెంటర్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఈనెల 18వ తేదీవరకు మూడు రోజులపాటు మూసి వేయడంతో పాటు రూ.50 జరిమానాను విధించారు. జరిమానాను సత్వరమే చెల్లించాలని ఆదేశించినట్లు తెలిపారు. గతంలో ఎన్నోసార్లు మౌఖికంగా చెప్పినా కూడా స్పందించకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపిస్తున్న సిటిఐ కేర్ ఆప్టికల్స్‌ను మూసివేశారు. అలాగే సాయి స్కానింగ్ సెంటర్ యాజమాన్యానికి ఫామ్-ఎఫ్ కి సంబందించిన రిపోర్టులు ఇవ్వని కారణంగా నోటిసు ఇచ్చినా కూడా స్పందించకుండా




నడిపిస్తున్నందున సాయి స్కానింగ్ సెంటర్ ను మూసివేయడం జరిగిందని డీఎంహెచ్ఓ తెలిపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా.మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించినా, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడిపించినా, డాక్టర్స్, సిబ్బంది మారిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో సంబందిత సమాచారం అందజేయాలని, లేనట్లయితే క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు 2010 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు యాక్టు ప్రకారం నడుచుకోవాలని, ఇంకా జిల్లాలో ఏవైనా రిజిస్ట్రేషన్ లేకుండా ఉన్నట్లయితే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్‌లు నిబంధనలు పాటించాలని, అర్హులైన డాక్టర్లు మాత్రమే స్కానింగ్ చేయాలని, స్కానింగ్ సెంటర్‌లో డాక్టర్లు మారినా, స్కానింగ్ మెషిన్ మారినా, ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమాచారమిచ్చి తగిన అనుమతులు పొందాలని, లేనట్లయితే చట్టప్రకారం చర్యలు ఉంటాయని సూచించారు. ఈ తనిఖీలలో డా.రవీందర్ గౌడ్, పీఓ ఎంహెచ్ఎన్, డా.కమల్ హసన్, యం.ప్రభాకర్ పాల్గొన్నారు.

# కస్తూరి విజయం.. పట్టుదలకు నిదర్శనం

- కస్తూరి విజయం పుస్తకం అందచేత
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమగ్ర శిక్షా, పాఠశాల విద్యాశాఖ ఆవిష్కరించిన కస్తూరి విజయం (కేజీబీవి విద్యార్థుల విజయగాథల) పుస్తకాన్ని బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు జీసీడీఓ గౌసియా బేగం, ఏపీఎం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2004లో నెలకొల్పిన కేజీబీవీల్లో చదువుకొని వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న 60మంది పూర్వ విద్యార్థులను గుర్తించి, కస్తూరి విజయం అనే పేరుతో పుస్తకాన్ని సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ రూపొందించింది. ఈ పుస్తకంలో జిల్లాలోని వివిధ కేజీబీవీలలో చదువుకున్న ఆరుగురు పూర్వ విద్యార్థులకు చోటు దక్కడంతో



వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. అదే విధంగా మరింత మంది పూర్వ విద్యార్థినుల వివరాలను సేకరించి, వారి విజయాలను ప్రస్తుత విద్యార్థినులకు తెలియజేసి, స్ఫూర్తిని కలిగించాలన్నారు. అలాగే ఆన్లైన్ లో నిర్వహిస్తున్న ఈఏపీసెట్, లాసెట్ శిక్షణ తరగతులకు విద్యార్థులు ఖచ్చితంగా హాజరు కావాలని, అలాగే పీజీసీఆర్టి తరగతులకు కూడా క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని, తద్వారా మంచి ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని, అందుకోసం వారిని ఎంతగానో ప్రోత్సహించాలని సూచించారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**హసన్ పర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త.**

హసన్ పర్తి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము బుధవారం నిర్వహించారు. మే 14 వరకు జరుగు ఈ



కార్యక్రమంలో హసన్ పర్తి పశువైద్యశాల పరిధి లోని ఆయా గ్రామాలలో షెడ్యూల్ ప్రకారము పశువైద్య సిబ్బంది వచ్చి ఉచితంగా టీకాలు ఇప్పించుకోవాలని హసన్ పర్తి పశు వైద్య అధికారి డాక్టర్ మాళవిక తెలిపారు. గాలికుంటు వ్యాధి అనేది చాలా ప్రమాదకరమైనది పశువులలో కాళ్లకు, గిట్టల మధ్య పుండ్లు, నోటిలో పుండ్లు అయి ఈ వ్యాధి సోకిన పశువులు చాలా బలహీనతమవుతాయి. కావున రైతు సోదరులందరూ తమ పశువులకు ఉచితం గా టీకాలు వేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ. బింగి సురేష్ జె వి ఓ. శారద ఎల్ ఎస్ ఏ నబి ,సాదిక్,రాహుల్ లు రైతు సోదరులు పాల్గొన్నారు.

## అజార హాస్పిటల్ లో అగ్నిమాపక రక్షణ అవగాహన సదస్సు

**ఏప్రిల్ 16, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడోవ రోజు బుధవారం (తేదీ 16042025) న అగ్నిమాపక శాఖ ఆధ్వర్యం లో అజార హాస్పిటల్ నందు అగ్నిమాపక రక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,



పాటించవలసిన మెలకువలు గురించి ఎస్ఎఫ్ఓ ఎల్. దయాకర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ అగ్నిమాపక కేంద్రాధికారి లి.దయాకర్, అజార హాస్పిటల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరా మా ఇండ్ల తనిఖీ

**వేలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త.**

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని చల్లపల్లి గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల తడాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ వెంకన్న



వాళ్లు కడుతున్న ఇండ్ల యొక్క నాణ్యతను వాడుతున్న ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అనుమకొండ ఆర్డిఓ వెంకన్న, మండల్ ఎమ్మార్వో కోమి, ఎంపీడీవో లక్ష్మీ ్మ ప్రసన్న, ఎంపీ ఓ భాస్కర్, పంచాయత్ సెక్రటరీ లక్ష్ మ్రణ్ మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**ప్రబాత వార్త ఎల్కతుర్తి**

మండలంలోని గోపాలపూర్, చింతలపల్లి,సూరారం తదితర గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రారంభోత్సవం జరిగినదని ఐకెపి అధికారులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయకుమార్ డిఎం సివిల్ సప్లై అధికారి మహేందర్, ఏవో అగ్రికల్చర్



అధికారిరాజకుమార్ ,ఏపిఎం , సీసీలు రవీందర్ శ్రీనివాస్, వివో అధ్యక్షురాలు ,కమిటీ మెంబర్స్ మహిళలు మహిళా సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు తరుగు పేరిట రైతులను మోసం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని అధికారులకు ఇటీవల పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు

## ధామేరలో పోషణ పక్షం

### పౌష్టిక ఆహారంతో నే సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

పోషణపక్షం. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాలింతలకు పిల్లల తల్లులకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ లు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన హాజరై మాట్లాడారు పిల్లలను ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ కు పంపించాలని సెంటర్లో ఏర్పాటుచేసిన పోషకాహారం ను తింటేనే ఎదుగుదల తో పాటు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసూన అంగన్వాడి టీచర్ స్వర్గం శ్యామల సాతురి. ప్రేమలత హింగే త్రివేణి ఆధ్వర్యంలో తల్లులకు. బాలింతలకు పౌష్టికాహారం గురించి తెలియజేశారు చిరుధాన్యాల ప్రాముఖ్యత తీసుకోవాల్సి జాగ్రత్తలపై పోషణ పక్షం చిత్రపటం వేసి బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టామని ఈ సందర్భంగా తెలిపారు.



## ఆశాకు నివాళులు అర్పించిన డిఎంహెచ్వో

**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

ముల్కనూర్ పిహెచ్సి పరిధిలోని ఆశా కార్యకర్తకు డిఎంహెచ్వో అప్పయ్య నివాళులర్పించారు. బుధవారం రోజున చంటయ్యపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆశా కార్యకర్త స్వరూప మృతి చెందడంతో ఆమె



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలు కుటుంబానికి హనుమకొండ జిల్లా ఆరోగ్య ఉద్యోగులు లక్ష 30000 రూపాయలు తోపాటు సిఐటియు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ 50 వేల రూపాయలు సేకరించి ఆర్థిక సహాయం అందజేసి స్వరూప కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియుఐ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సిహెచ్ రాజేశ్వరి కల్పన యాకూబ్ రమాదేవి సంధ్య శోభ సునీత పుతిలి శ్రీవాణి సుకన్య ఆశాలు ఏఎన్ఎంలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

## జయంతిని పార్టీ సభగా అభివర్ణించడం సబబు కాదు

### సభా మర్యాద పాటించంది మీరే:

### మండల మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలు గురి రాజు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ సభగా అభివర్ణించడం సబబు కాదని టిఆర్ఎస్ నాయకులకు మండల మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగురి రాజు సూచించారు. బుధవారం రోజున ప్రెస్మీట్లో వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం 134వ అంబేద్కర్ జయంతి



ఉత్సవాన్ని మహనీయుల ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ఉత్సవ సభలో పాల్గొనకుండా సభ మర్యాదను పాటించకుండా జయంతి ఉత్సవాన్ని వ్యక్తిగత మార్చుకొని అవమానించింది మీరే అని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష ద్వారా పదవులను పొంది కాంగ్రెస్ పార్టీని అవమానించడం విడ్డూరం అన్నారు. మలి దశ ఉద్యమంలోతెలంగాణ కోసం పార్లమెంటులో కొట్లాడి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ను సమస్యలోకి లాగడం అమారుషమని అన్నారు. గత ప్రభుత్వంలో పదవులను అలంకరించి పదవులను కోల్పోయి పదవులు ఉన్నట్టుగా వివరించడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఏడ్రా ఆదరి రవీందర్ మాచర్ల సదానందం డబ్బా శంకర్ మీసం మహేష్ నరేందర్ గౌడ్ గుడి కందుల రాజు పోగుల శ్రీకాంత్ దస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్ బొల్లంపల్లి ప్రకాష్ తదితర లు పాల్గొన్నారు

## రాష్ట్రాన్ని ఎల్కతుర్తి లో ఏమి అభివృద్ధి చేశారని టిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాటు చేస్తున్నారు......

### బిజెపి జిల్లా నాయకులు ఎర్రగోళ్ళ శ్రీనివాస్ యాదవ్

**ప్రభాత వార్త ఎల్క్ తుర్తి**

మండల కేంద్రములో బిజెపి జిల్లా నాయకులు ఎర్రగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు ఏమి చేసావని సంబరాలు జరుపుకుంటున్నార నీ ఆయన అన్నారు ఎక్కడ అభివృద్ధి చేశారో ప్రజలకు చూపించి సభ ఏర్పాటు చేయాలనిటిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని తండ్రి కొడుకు లు తెలంగాణ ప్రజలను మోసం చేసి వెయ్యాల కోట్ల రూపాయలను సంపాదించి ధరణి పేరుతో ప్రభుత్వ భూములను మెక్కరని తన కూతురు మద్యం పేరుతో దేశాన్ని రాష్ట్రాన్ని ముంచారని అన్నారు కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నట్టేట ముంచ్చారని అన్నారు బిజెపి పార్టీ మండల అద్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.25 ఏండ్ల టి ఆర్ ఎస్ పండుగ అని సభ పేరుతో ఎత్తులు పై ఎత్తులు ఎస్తూ న్నారాన్ని ఎన్ని ఎత్తులు వేసిన ప్రజలు నమ్మరని ఈ సంధర్భంగా అన్నారు ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ యాదవ్ తో పాటు. గొర్ల కాపార్ల విభాగం జిల్లా అద్యక్షులు వెంకటేష్ యాదవ్ మండల పార్టీ అద్యక్షులు శ్రీకాంత్ యాదవ్ వెంకటేష్ పెరుగు మధు తది తరులు పాల్గొన్నారు.....



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి ప్రముఖులు.

**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ మేనకోడలు పూజిత రాకేష్ ల వివాహ మహోత్స వేడుకలు మంగళవారం శ్రీ వైష్ణవి గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ మహోత్సవ వేడుకలకు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రతీప్ రావు కుటుంబ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ్ హరి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుతోట రాజు, డివిజన్ అధ్యక్షులు కోమాకుల నాగరాజు, కర్నె వాసుదేవ్, సీనియర్ నాయకులు కోట సతీష్, చింతం రాజు తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

